PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO

Regd. No. M. 1118

సంపుటం 53 సంచిక 176

మదరాసు మంగళవారం 27-9-1966 ★★ THE ANDHRA PATRIKA 6 పుటలు 10 పైసలు (విమానంద్వారా 14 పైసలు)

* ఆంధ్ర సచిత్ర వార పత్రిక *
ప్రతి శుక్రవారం
కొత్త సీరియల్స్‌తో, వ్యంగ్య చిత్రాలతో
తాజా సినీ వార్తలతో వెలువడుతున్నది.
ప్రతివారం తప్పక చదవండి!

టెక్స్‌మో మోటార్లు & పంపులు
Phone 3347
Grams Texmotor
TEXMO
ఉక్కు పంపత్తులను స్వీకరించండి.
టెక్స్‌మో ఇండస్ట్రీస్, పార్కు రోడ్, విజయవాడ-1.

శ్రమ్యాన్ని సమకూర్చుకునే శక్తినిబట్టే కొత్త ఉక్కు కర్మాగారాలు

బేగంపేటలో ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి ప్రకటన

ప్రస్తుతం కొత్త ఉక్కు ఫ్యాక్టరీలు వద్దని ప్రణాళికా సంఘం అంటున్నట్లు వెల్లడి

చిన్న కర్మాగారాలు పెట్టవలసి వుంటుందని అనలేదని వివరణ

హైదరాబాద్, సెప్టెంబర్ 26:

ప్రస్తుతానికి కొత్త ఉక్కు కర్మాగారాలు వద్దని ప్రణాళిక సంఘం అంటున్నారని, అయితే, దేశంలో ఉక్కుఉత్పత్తిని ఇప్పటికన్న అధికం చేయవలసిన అవసరం వున్నదనీ, ప్రస్తుతం ద్రవ్యపరిస్థితి కటకటగా వున్నదని, ద్రవ్యాన్ని సమకూర్చుకునే శక్తినిబట్టే ఉక్కుకర్మాగారాల స్థాపన ఆధారపడివున్నదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ఇవ్వాళ వుదయం బేగంపేట విమానాశ్రయంలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ అన్నారు.

చిన్న కర్మాగారాలు పెట్టవలసి వుంటుందని తాము చెప్పలేదని, ఉక్కు కర్మాగారం స్థాపన విషయంలో గల భిన్నాభిప్రాయాలను వివరిస్తూ తాము కేరళలో మాట్లాడివుంటామనీ, ఉక్కు ధర తక్కువచేసి పరిస్థితి రావాలంటే, హెచ్చు ఉత్పత్తి అవసరమనీ ఆమె అన్నారు. ఇప్పుడు బొకారో కర్మాగార విస్తరణకే ఇబ్బందివున్నదని, అందువల్లనే ప్రణాళికా సంఘం కొత్త కర్మాగారాలను వద్దంటున్నదని ఆమె మరొక ప్రశ్నకు బదులుగా అన్నారు.

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నేడు ఎర్నాకులంనుండి ప్రత్యేక విమానంలోమ్యాంఢిల్లి కివెళ్తూ బేగంపేట విమానాశ్రయంలో కొంతసేపు ఆగారు.

ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి వారి సతీమణి శ్రీమతి రాఘవమ్మ గవర్నర్ సతీమణి శ్రీమతి పిస్నమ్మాతాను పిళ్లై, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ పి. తిమ్మారెడ్డి నగర పాలక అధ్యక్షుడు శ్రీనర్సి ఆమెకు పుష్పమాలలు సమర్పించి స్వాగతం ఇచ్చారు.

అనేకమంది ప్రజలుకూడా ఆమెకు పుష్పహారాలు సమర్పించి ఆమెదర్శనం చేసుకున్నారు. ప్రధానితోపాటు విమానంలో మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ డి. పి. మిశ్రా, కేంద్ర ఆహారమంత్రి శ్రీసుబ్రహ్మణ్యం,కేంద్రమంత్రి శ్రీ దినేష్‌సింగ్ కూడ వచ్చారు.

శ్రీమతి ఇందిరాగాంధి విమానం ఉదయం 9—30 గం. లకు బేగంపేట విమానాశ్రయంలో దిగింది. ఆమెకు స్వాగతం చెప్పటానికి అనేకమంది వగర ప్రముఖులు విమానాశ్రయానికి వచ్చారు. ముఖ్యమంత్రి శ్రీకాసు బ్రహ్మానందరెడ్డి, మంత్రులు శ్రీయుతులు ఎ. పి. మబ్బారెడ్డి, డా. ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య, తాండే వీరరాఘవులు, ఎన్. చెంచురామానాయుడు, పి. వి. నరసింహారావు, నభాపతి శ్రీ బి. ఎ. మబ్బారెడ్డి, ప్రదేశ్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీ ఎ. బి. రాజు, విద్యుచ్ఛక్తి బోర్డు అధ్యక్షులు శ్రీ జె. వి. నరసింహారావు ఆర్థికమంత్రి శ్రీ ఎం. చెన్నారెడ్డి, ప్రభృతులను ప్రధానమంత్రికి పరిచయం చేశారు.

ప్రధానమంత్రికి స్వాగతం యివ్వవచ్చిన వారిలో ప్రధానకార్యదర్శి శ్రీ అనంతరామన్, ఐ. జి. పి. శ్రీ ఎ. కె. కె. నంబియార్ అడిషనల్ ఐ. జి. పి. శ్రీ శివకుమార్‌లాల్, నగర పోలీసు కమీషనరు శ్రీ కొండపల్లి వాసుదేవరావు ప్రభృతులు ఉన్నారు.

అనేకమంది శాసనసభ్యులు, పార్లమెంటు కాంగ్రెస్ కార్యకర్తలు, ఆమెకు స్వాగతం యివ్వవచ్చినవారిలో ఉన్నారు.

శ్రీమతి ఇందిరాగాంధి విమానాశ్రయంలో ముఖ్యమంత్రి ఏర్పాటు చేసిన అల్పాహార విందు స్వీకరించారు. ఆమె ముఖ్యమంత్రి కాసుబ్రహ్మానందరెడ్డి ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులుశ్రీ తిమ్మారెడ్డిగార్లతో కొంతసేపు మాట్లాడారు.

10—20 గం. కు ఆమె విమానం బేగంపేటనుండి బయలుదేరి ఢిల్లీవెళ్లిపోయింది.

పొదుపంటే ఇదేనా?

శాస్త్రినగర్, సెప్టెంబరు 26: పొదుపు, విందులు ఒకే మారుచేయడం సాధ్యం కాదని కేరళ మాజీ గవర్నరు శ్రీ అజిత్ ప్రసాద్ జైన్ అన్నారు.

శ్రీ జైన్ నిన్న అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సమావేశంలో ప్రసంగిస్తూ, ప్రధాని, కాంగ్రెస్ అధ్యక్షుడు, కాంగ్రెస్ కమిటి సభ్యుల గౌరవార్థం మొన్నరాత్రి ఎర్నాకుళం మునిసిపాలిటీ జరిపిన, విందును ప్రస్తావించి పైన పేర్కొన్న విధంగా అన్నారు.

"కాంగ్రెస్‌వారు పొదుపునుగురించి మాట్లాడుతూ అలాటి విందులో ఎలా పాల్గొనగలిగారు? మీరు పొదుపును ఆచరణలో పెట్టడం ఈ విధంగానే నా?—" అని ఆయన విమర్శించాడు.



11 వ స్థానానికి రాజీ అన్న ప్రసక్తే లేదు

ప్రజాస్వామ్యంలో ఎన్నిక మామూలేనని ముఖ్యమంత్రి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాదు, సెప్టెంబర్ 26

ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికలసంఘంలో 11వ స్థానానికి పోటీ తప్పదు. ఇప్పుడు రాజీ అన్న ప్రసక్తేలేదు" అని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి "ఆనంద నిలయం"లో పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ నేడు అన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు ఎర్నాకులం నుంచి బొంబాయి మీదుగా రాజధానికి తిరిగివచ్చారు. ఆ సందర్భంలోవిమానాశ్రయంలో వారికి ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పి. తిమ్మారెడ్డి, రాష్ట్ర ఆర్థికమంత్రి డా. ఎం. చెన్నారెడ్డి, సహకారమంత్రి శ్రీ తోట రామస్వామి, పబ్లిక్ వర్క్సుమంత్రి శ్రీ టి. వి. రాఘవులు, రాష్ట్ర విద్యున్మండలి అధ్యక్షుడు శ్రీ జె. వి. నరసింగరావు, ఇంకా అనేకమంది శాసనసభ్యులు, పి.సి.సి.సభ్యులు స్వాగతం ఇచ్చారు.

ఆ అనంతరం తమ అధికార నివాసగృహం "ఆనంద నిలయం"లో పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ఎర్నాకులంలో తాము కాంగ్రెస్ అధ్యక్షునితో మాట్లాడివున్నామని, అందులో చెప్పతగిన విశేషం ఏమీలేదని ముఖ్యమంత్రి అన్నారు.

అయితే ఐకమత్యం, మంతనాల సంగతి ఏమిటి? అని ఒక విలేఖరి ప్రశ్నించగా, 'ఎన్నికలలో పోటీకి, ఐకమత్యానికి సంబంధం ఏమిటి' అని ముఖ్యమంత్రి ఎదురు ప్రశ్నగా సమాధానం ఇచ్చారు.

11వస్థానానికి ఎన్నిక జరుగుతుంది. ఎన్నిక అన్నది ప్రజాస్వామ్యంలో భాగంఅని ఆయన వివరించారు.

కేంద్రమంత్రి శ్రీ రఘురామయ్యకూడా రాజధానిలోని ప్రభుత్వ అతిథిభవనంలో పత్రికా విలేఖరులతో గోష్ఠి జరిపారు. తాము ఎన్నికలకు సిద్ధం అవుతున్నామని, పి.సి.సి. లోని 310 ఓట్లలోను తమకు కనీసం 180 ఓట్లయినా రాగలవని అనుకుంటున్నామని ఆయన యీ గోష్ఠి సందర్భంలో చెప్పారు.

అధికారవర్గంవారు ముఖ్యమంత్రి అభ్యర్థి కనీసం 40 ఓట్ల మెజారిటీతో నెగ్గడం ఖాయం. అని అంటున్నారు.

శాస్త్రినగర్‌లో రైల్వే సౌకర్యం

శాస్త్రినగర్, సెప్టెంబర్ 26: అఖిల భారత కాంగ్రెస్ సంఘ సమావేశానికి వచ్చిన ప్రతినిధుల, ఇతరుల సౌకర్యంనిమిత్తం దక్షిణ రైల్వేవారు ఇక్కడ ఒక శిబిర కార్యాలయం ఏర్పాటుచేశారు.

ప్రయాణ సమాచారం తెలియజేయటంలోనూ, టిక్కెట్ల కొనుబడిలోనూ ఈ కార్యాలయానికి ప్రతినిధులకు ఎంతో మనరువస్తూ, సంతృప్తిగా, సహాయపడ్డారు. ఎర్నాకులం స్టేషన్‌నుంచి ప్రత్యేక రైళ్లు వేయటంకూడా జరిగింది. ఈ వ్యవహారం అంతా డి. రైల్వే చీఫ్ కమర్షియల్ మేనేజరు సెండెంటు కె. జె. చండీ, ఉలవకోట డివిజనల్ మేనేజరు సెండెంట్ వి. కె. స్థాణువాథన్ పర్యవేక్షణక్రింద జరిగింది.

చైనా ఆక్రమిత ప్రాంతాల విముక్తికి చర్యలు

వెల్లడిచేయటం యుక్తంకాదని ప్రధాని వివరణ

హైదరాబాద్, సెప్టెం 26: చైనా ఆక్రమించిన భూభాగాన్ని తిరిగి వశం చేసుకోవటానికి తీసుకోదలిచిన చర్యలను వెల్లడి చేయటము యుక్తము కాదని ప్రధానమంత్రి ఇందిరా గాంధి ఇవ్వాళ ఇక్కడ అన్నారు.

ప్రధానమంత్రి ఎర్నాకులం నుంచి ఢిల్లీ వెడుతూ ఇక్కడికి విమానాశ్రయంలో ఆగినప్పుడు పత్రికా ప్రతినిధి ఒకరు అడిగిన ప్రశ్నకు ప్రత్యుత్తరంగా ఈమాట చెప్పారు. ఇందుకు చర్యలు తీసుకోవాలని ఎర్నాకులంలో ఎ. పి. సి. సి. యే కాక లోగడ పార్లమెంటు తీర్మానించి వుంటుందని కూడా ఆమె అన్నారు.

ఎర్నాకులం పథలవల్ల కాంగ్రెసువారిలోను ప్రజలలోనూ కూడా కాంగ్రెస్ కార్యక్రమం పట్ల ఒకవిధమైన జిజ్ఞాస, దీక్ష పుట్టి అయినవని ఆమె అన్నారు.

వియత్నాం మీద పోరాటం ప్రజ్వరిల్లితే ఇరుగు పొరుగు దేశాలకేకాక ఆగ్నేయ ఆసియా అంతకూ ముప్పు కలుగుతుందనీ శాంతి స్థాపన విషయమై దవుత్యస్థాయిలో చర్యతీసుకోబడు తుందనే శాంతి స్థాపనకు భారతదేశం చేస్తున్న కృషి కొంత ఫలించిందనీ ఆమె అన్నారు.

విభిన్నదేశాలతో మన సంబంధాలు అద్భుత ముగా ఉన్నదన్నారు. ఐక్య రాజ్య సమితి ప్రధాన కార్యదర్శిగా తిరిగి శ్రీ ఊంతే వుండాలని మనం కోరామనీ, ఆయన ఒప్పుకోనకపోతే వీమి చేయాలనేది విదేశాంగ మంత్రి సమితి నుంచి తిరిగి వచ్చిన తర్వాత ఆలోచిస్తామనీ చెప్పారు.

నాగార్జున సాగర్ ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి తామురావటం ముఖ్యమంత్రి అభిమానాన్ని తమ వీలుని బట్టి వుంటుందన్నారు.

తాగుబోతు దొంగతనం

పారిస్, సెప్టెంబర్ 26: పారిస్‌లో ఒక సారాయిబట్టీలో దొంగతనం చేద్దామని వచ్చిన దొంగ, తాగి దొంగతనం చేయవచ్చునని పట్టుబడిపోయాడు.

అంటూనే యీ పట్టుబడటంకూడా వివిధ చేసి తమకుతోచకపోయారు.

త్రంగా జరిగింది. దొంగసారాయిబట్టీలో చేరి త్రాగడం మొదలుపెట్టాడు. కొంచెం కొంచెం చొప్పున ఎక్కువగా త్రాగేశాడు. త్రాగుతున్నకొద్దీ అతనికి ఆత్మవిశ్వాసం పెరుగుతూవచ్చింది. చివరికి దొంగతనం చేసేవాళ్ళు ఇనుపపెట్టె వగలకొట్టడం ఎందుకని, నాల్గు హెండ్రడ్ వెయిట్ల బరువువున్న ఇనుపపెట్టెను అమాంతం కదపాలని, ఎత్తుకుపోవాలని ప్రయత్నించాడు. తీరా తెల్లవారి పోలీసులు వచ్చిన వేళకు ఆ దొంగ అక్కడే వున్నాడు. అతనిచేయి ఆ ఇనుపపెట్టెక్రింద పడివుంది. అతనికి ఎటువంటి దెబ్బగాని తగలలేదు.కాని సారాయి మత్తుమాత్రం వదలకుండా పడివున్నాడు. అప్పుడు పోలీసులు అతణ్ణి అరెస్టు

20 సమితులలో పౌష్టిక ఆహారపథకం అమలు

తిరుపతి, సెప్టెంబరు 26: రాష్ట్రములో 20పంచాయతీసమితులకు మొత్తం రు 9 లక్షల 17 వేలు పౌష్టికాహార పథకం క్రింద రాష్ట్రప్రభుత్వము విడుదలచేసింది.

ఈ పథకం క్రింద పిల్లలకు' బలహీనులైన వారికి ఉచితంగా ఫలాలు, గ్రుడ్లు, కూరగాయలు యిస్తారు.

ఈ పథకమును అమలు జరిపేందుకు పంచాయతీ రాజ్‌లోవున్న అధికారులు, సిబ్బందికిగాను పై మొత్తంలో రు 89100 కేటాయించారు. డిపార్టుమెంటుకార్యాలయాలకు సిబ్బందికి గాను321960; పథకమును అమలు జరిపేందుకు పంచాయతీ సమితులకు సహాయపు గ్రాంట్లక్రిందరు349492లు కేటాయించారు.

బావుల త్రవ్వకానికిగాను ఒక్కొక్క సమితికి రు 15 వేలు కూడా ప్రభుత్వము మంజూరు చేసింది.

జపాను తుపానులో ఆస్తి, పంట, జననష్టం

130 వంతెనలకు దెబ్బ: 15 నౌకలు మునక

టోకియో, సెప్టెంబరు 26: జపాన్‌లో గత ఆరేళ్ళలో ఎరుగనంతటి తీవ్రమైన తుఫాన్ చెలరేగింది.200కిపైగా మరణించి ఉంటారని పోలీసులు అంచనా వేశారు. ఆస్తిపాస్తులకు, పంటలకు విశేషమైన నష్టం జరిగింది. రాత్రికి తుఫాను తీవ్రత తగ్గిపోయింది.

మధ్య, పశ్చిమ ప్రాంతాలు తుఫాను దెబ్బకు ఎక్కువగా గురైనాయి. దక్షిణ జపాన్‌కు "జాన్"అనే తుఫాను ప్రమాదం వుందని, మంగళవారంనాడు అది తనధాటి చూపవచ్చునని వాతావరణ శాస్త్రజ్ఞులు హెచ్చరించారు.

తుఫాను ప్రమాదంలో 170 మంది మరణించారని, 140 మంది జాడ తెలియలేదని, గతరాత్రి అధికారులు తెలియచేశారు. టోకియోకు దక్షిణంగా కల యామనాషిలో పోలీసులు ఒకవిధంగా నిస్పృహచెందారు. జాడతెలియకపోవడమనే ప్రసక్తే వుండక పోవచ్చునని, పుజివద్ద కొండచెరియలు విరిగిపడగా చాలమంది గ్రామస్థులు మరణించారని వారిలో బ్రతికి బయటపడ్డవారు బహుశా ఉండకపోవచ్చునని పోలీసులు అంటున్నారు.

ఇదివల్ల రెండు గ్రామాలే నామరూపాలు లేకుండా పోయాయి. అక్కడ అంతా బురదమయం.

1959 సెప్టెంబర్ తుఫానులో 5000 మందికి పైగా మరణించారు. ఇప్పుడు పరిస్థితి బాగా దెబ్బతిన్నది.

ఇప్పటి ప్రమాదంలో 40,000 ఇళ్ళకు పైగా పరదపాలయినాయి. 5000ఇళ్లు ధ్వంసమైనాయి. 130 వంతెనలు కొట్టుకుపోయినాయి. 15 నౌకలు మునిగి పోయాయి, మరి 16 కొట్టుకు పోయాయి. 600 రహదార్లకు గండ్లు పడ్డాయి.

50, 000 మందికి పైగా ప్రజలు ఇళ్ళను పోలైనారు.

రాష్ట్రపతి సానుభూతి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 26: జపాన్‌లో తుఫానువల్ల కలిగిన నష్టానికి విచారం సానుభూతి తెలుపుతూ జపాన్ చక్రవర్తికి రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ సందేశం పంపారు.

న్యూయార్క్, సెప్టెంబర్ 26: జపాన్ రాజ్యసమితి సర్వప్రతినిధి సభలో భారతప్రతినిధివర్గం నాయకుడు శ్రీ స్వరణ్‌సింగ్ గతరాత్రి యిక్కడకు వచ్చారు. నేటి సమావేశంలో నైజీరియా ఆఫ్రికా సమస్యపై ఆయన ప్రసంగిస్తారు. ప్రపంచ వ్యవహారాలపై చర్చ సందర్భంగా అక్టోబర్ 5వ తేదీన ప్రసంగిస్తారు.

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ: ద్రవ్యాభావం ఉంటే రెండు దశలలో పథకం

ప్రధానమంత్రికి శ్రీబ్రహ్మానందరెడ్డిసూచన: "అయిదవకర్తాగారంపై వెంటనే ప్రకటనచేయాలి"

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, సెప్టెంబర్ 26:

అయిదవ ఉక్కు కర్మాగారాన్ని వెంటనే విశాఖలో స్థాపిస్తామని భారత ప్రభుత్వం ప్రకటన చేయవలసి ఉన్నదనీ, చిన్న కర్మాగారాలు పెట్టడం అంటే అవి లాభసాటి కావనీ, ప్రజలు ఆందోళన చెందుతున్నారనీ, ఉక్కు కర్మాగార స్థాపనకు ద్రవ్యాభావం ఉంటే రెండుదశలలో విశాఖ కర్మాగార స్థాపనకు పథకం వెయ్యవలసిందనీ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి యివాళ ఉదయం బేగంపేట విమానాశ్రయంలో ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీని కలుసుకొని ఆంధ్రప్రజల అభిప్రాయాన్ని వివరించారు.

చిన్న కర్మాగారం గురించి తాము ప్రస్తావించలేదని ప్రధానమంత్రి తమకు చెప్పారని, ఆనంద విషయంలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రితెలియజేశారు.

రెండు ఉక్కు కర్మాగారాల కనీరు 80 కోట్లు వాల్గవ్రణాళికలో కేటాయించబడిందనీ, ఉక్కు మంత్రిత్వశాఖ, ప్రధాన మంత్రి, కొత్తఉక్కు కర్మాగార విషయమై సానుభూతితోనే ఉన్నారనీ ఆయన అన్నారు. పోత ప్రణాళికా శాఖ కొంత తటపటాయింపుగా ఉన్నదనీ, తుదకు మనకు విశాఖపట్నంలో అయిదవ ఉక్కుకర్మాగారంవస్తుందనే తమకు దృఢమైన విశ్వాసం ఉన్నదని ముఖ్యమంత్రి వ్యక్త చేశారు. ఈవిషయమై ఆంధ్రప్రజల గావుమైన కాంక్షను ప్రధాన మంత్రికి వివరించామని కూడా శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు. పేలం, హోస్పేటల విషయమై కేంద్ర ప్రభుత్వం ఏమి చేస్తున్నా ఆంధ్రప్రభుత్వానికి సంబంధించినది కాదనీ విశాఖలో వెంటనే ఉక్కుకర్మాగార స్థాపన విషయం మటుకు ఆంధ్రప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికేనే నచ్చచెపుతున్నదనే ముఖ్యమంత్రి అన్నారు.

విబంధరాజ్య అధినాయక సమావేశం

శ్రీమతి గాంధి వివరణ

హైదరాబాద్ సెప్టెంబర్ 26: న్యూఢిల్లీలో జరుగనున్న విజంధరాజ్య అధినాయక సమావేశంలో ఫలానా విషయాన్ని గురించి చర్చించాలని ఏమీలేదని ప్రధానమంత్రి శ్రీమతి గాంధి నేడు ఇక్కడ విజదం చేశారు.

భారతదేశం, యుగోస్లావియా, అరబ్ రిపబ్లిక్‌లు ఒకరి అభిప్రాయాలను ఒకరు పెంచుకొనడం నిమిత్తమే ఈ సమావేశం జరుగుతున్నదని ఆమె తెలియజేశారు.

అయితే ఆ సందర్భంలో ముఖ్యంగా చర్చకు వచ్చే విషయం ఏమిటి అని అడగ్గా, "మీ పత్రికలవాళ్ళు చిన్న విషయాలకు పెద్దమాటలు తగిలించి, ఆశలను కొటలుదాటిస్తూవుంటే చిత్రాలను సృష్టిస్తూవుంటారు" అని ఆమె సమాధానం ఇచ్చారు.

భారతదేశం, యుగోస్లావియా, అరబ్‌రిపబ్లిక్‌లమధ్య సంబంధాలు చాలా బాగున్నాయని మరొక ప్రశ్నకు సమాధానం ఇస్తూ శ్రీమతి గాంధి విశదంచేశారు.

ప్రాచీన గ్రంథాలకు దహన సంస్కారం: రెడ్‌గార్డుల విలయతాండవం

మాస్కో, సెప్టెంబర్ 26: మానవజాతి చరిత్రలోనే తొలిసారిగా కాయితాలను తయారుచేయడం, ముద్రించడం కనిపెట్టిన చైనాలో నేడు రెడ్‌గార్డులు పుస్తకాలను కాల్చివేయడమనే విలయతాండవం చేస్తున్నారు -అని ఒక సోవియట్ పత్రిక విలేఖరులు పెకింగ్‌నుంచి తెలియజేస్తున్నారు.

"మావో అభిప్రాయాలకు అనుగుణం కాని" పుస్తకాలను అన్నిటిని సెప్టెంబర్ 10 వ తేదీలోగా వదలించుకోవాలని ప్రజలకు రెడ్‌గార్డులు గడువు పెట్టారని ఈ విలేఖరి యువ కిమ్యూనిస్టుల పత్రిక "కొమ్ సోమోల్స్కాయా ప్రావ్దా"కు పంపిన వార్తలో తెలియజేశాడు.

ఈ విలేఖరి ఇంకా ఇలా వ్రాస్తున్నారు:- "రెడ్‌గార్డులు ఈ విధంగా నిర్ణయించారు గనుక, చాలామంది తమవద్ద వున్న పుస్తకాలను-పాత పుస్తకాలను, విదేశీ రచనల అనువాదాలను, విదేశ భాషల గ్రంథాలను, ఆధునిక చైనా రచయితల గ్రంథాలను-చెత్త కాయితాలు అమ్మేవాడికి ఇవ్వడం శ్రేయస్కరమని భావిస్తున్నారు.

"రెడ్‌గార్డులు తమ పోరాటాన్ని ప్రైవేటు గ్రంథాలయాలకే పరిమితం చేయలేదు. దేశమంతటా వారు లక్షలకొలది పుస్తకాలను సంపుటాలను ధ్వంసం చేయడంలో పుస్తకాల దుకాణాల కార్యకర్తలకు తోడ్పడుతున్నారు. కాయితాలు తయారుచేయడం, ముద్రణకు కనిపెట్టిన దేశంలో పుస్తకాలు చెత్తకాయితాలు అమ్మేవాళ్లను కువ్వలు తెప్పలుగా అప్పగించడమనేది ఏ దుర్దైవ విలసితమో."



క్రీడారంగం:

క్రికెట్ పునరుజ్జీవనం: బరోడా మహారాజా విజ్ఞప్తి

విజ్జీపేరిట విశ్వవిద్యాలయ మండల పోటీలు

బరోడా, సెప్టెంబరు 25: భారత్‌లో క్రికెట్ పునరుజ్జీవనానికి కృషి సాగించాలని క్రికెట్ కంట్రోలు బోర్డు అధ్యక్షుపదవినుంచి విరమిస్తున్న సందర్భంలో బరోడా మహారాజా ఉద్బోధించారు. విజయనగరం మహారాజ కుమార్ డాక్టర్ విజయానంద్ (విజ్జీ) సంస్మరణార్థం విశ్వవిద్యాలయ స్థాయిలో మండల టోర్నమెంటు జరుగనున్నట్లు కూడా ఆయన తెలియచేశారు.

నే డిక్కడ జరిగిన క్రికెట్‌కంట్రోలు బోర్డు వార్షిక సర్వ ప్రతినిధిసభలో బరోడా మహారాజా ప్రసంగిస్తూ గత రెండు దశాబ్దాలలో క్రికెట్ ఆదేవర్దతోనే పెద్దబాబు వచ్చిందని, వెస్ట్‌ఇండీస్ జట్టు అయితూపుంటే తప్ప ఇతర సందర్భాలలో ఆట ఆకర్షణీయంగా ఆనందదాయకంగా వుండనేవుండలేదని అన్నారు.

క్రికెట్ పునరుజ్జీవన బాధ్యత అటగాళ్ళపైన, ప్రేక్షకులపైన, పత్రికలపైన, క్రీడాసంఘాలవారిపైన సమానంగావుందన్నారు. కనీసం మనపైనా మనదేశంలోనైనా క్రికెట్ పునరుజ్జీవనానికి పాటుపడవలెనన్నారు.

బరోడా మహారాజా క్రికెట్ బోర్డు అధ్యక్షు పదవిని మూడు సంవత్సరాలపాటు నిర్వహించారు.

క్రికెట్ కంట్రోలుబోర్డుకు క్రింది కొత్త కార్యవర్గం ఎన్నికైనది:

అధ్యక్షుడు: జడ్: అర్. ఇరానీ.

సంయుక్త కార్యదర్శులు—ఎస్. శ్రీరామన్, బి. ఎల్. పాఠుర్.

గౌరవ కోశాధికారి: ఎస్. ఏ. చిదంబరం.

పరిపాలనా విభాగానికి ఎన్నికైనవారు.

ఉపాధ్యక్షులు—ఎ. ఎస్. ఘోష్, పి. ఎస్. రూంగ్టా, అర్. పి. మెహతా, కె. ఎస్. రంగ్నేకర్, ఎస్. చిన్నస్వామి.

1967 జూలైలో భారత క్రికెట్ బట్టు ఇంగ్లండు, తూర్పు ఆఫ్రికాలో పర్యటించేందుకు, 1967 నవంబర్‌నుంచి ఆస్ట్రేలియా క్రికెట్ జట్టు భారత్‌లో పర్యటించేందుకు నిర్ణయమైనది.

విజ్జీ ట్రాఫీకై విశ్వ విద్యాలయమండల క్రికెట్ టోర్నమెంట్ నాగపూర్‌లో 1967 జనవరి 10 నుంచి జరుగుతుంది.

క్రికెట్ సెంట్రల్ కమిటీకి క్రిందివారు ఎన్నికైనారు:

దత్తారే (అధ్యక్షుడు), అధికారి, గులాం అహ్మద్, ఎమ్. కె. మంత్రి.

లాల్‌బహదూర్‌శాస్త్రి, విజ్జీ లారియాల గౌరవ సంస్మరణగా రెండు నిమిషాలపాటు సభ్యులు మౌనం పాటించారు.

టోకియోకు లాల్ ముఖర్జీ ఆగమనం

టోకియో, సెప్టెంబర్ 25: భారత డేవిస్‌కప్ జట్టు సభ్యులు జయదీప్ ముఖర్జీ, రమ్‌జిత్‌లాల్ విమానంలో నే డిచ్చటకు చేరారు. అర్. కృష్ణన్ ఈనెలరే టోకియో చేరారు.

భారత్—జపాన్‌లకు జేవిస్‌కప్ మూడు మండలం పైనలు శుక్రవారంనుంచి జరుగుతుంది.

దక్షిణ భారత ఎథ్లెటిక్ సంఘం

మద్రాసు, సెప్టెంబర్ 25: దక్షిణ భారత ఎథ్లెటిక్ సంఘానికి 1966—67 సంవత్సరానికి క్రింది కార్యవర్గం ఎన్నికైనది:

అధ్యక్షుడు: వి. ఎస్. రామస్వామిమొదలియార్,

ఉపాధ్యక్షులు: పి. ఎస్. శివశంకరంమొదలి నాయుడు.

సంయుక్త కార్యదర్శులు—ఎస్. శ్రీరామన్, బి. ఎల్. మాథురుర్.

గౌరవ కోశాధికారి: ఎమ్. ఏ. చిదంబరం.

పరిపాలనా విభాగానికి ఎన్నికైనవారు.

ఉపాధ్యక్షులు—ఎ. ఎస్. ఘోష్, పి. ఎస్. రూంగ్టా, అర్. పి. మెహతా, కె. ఎస్. రంగ్నేకర్, ఎస్. చిన్నస్వామి.

1967 జూలైలో భారత క్రికెట్ బట్టు ఇంగ్లండు, తూర్పు ఆఫ్రికాలో పర్యటించేందుకు, 1967 నవంబర్‌నుంచి ఆస్ట్రేలియా క్రికెట్ జట్టు భారత్‌లో పర్యటించేందుకు నిర్ణయమైనది.

విజ్జీ ట్రాఫీకై విశ్వ విద్యాలయమండల క్రికెట్ టోర్నమెంట్ నాగపూర్‌లో 1967 జనవరి 10 నుంచి జరుగుతుంది.

క్రికెట్ సెంట్రల్ కమిటీకి క్రిందివారు ఎన్నికైనారు:

దత్తారే (అధ్యక్షుడు), అధికారి, గులాం అహ్మద్, ఎమ్. కె. మంత్రి.

లాల్‌బహదూర్‌శాస్త్రి, విజ్జీ లారియాల గౌరవ సంస్మరణగా రెండు నిమిషాలపాటు సభ్యులు మౌనం పాటించారు.

హిందూపురం కాలేజి భవనం

ముఖ్యమంత్రిచే శంకుస్థాపన

హిందూపురం, సెప్టెంబర్ 24: ఇక్కడ శారదాంబా దాసా గోవిందయ్య శెట్టి కళాశాల భవనానికిమొన్నరాత్రి ముఖ్యమంత్రిశ్రీకాసు బ్రహ్మానందరెడ్డి శంకుస్థాపన చేశారు.

కళాశాల నిర్వాహక వర్గము వారు భవన నిర్మాణములో డబ్బులుబాగా కాకుండాచూడాలని, విరాళాలు శ్రద్ధగా వసూలు చేయాలని, కళాశాలను ప్రభుత్వము లేదా సహాయము చేయగలదని ముఖ్యమంత్రి చెప్పారు.

ప్రదేశ్‌కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పి. తిమ్మారెడ్డి మాట్లాడుతూ, కళాశాలకు అనుబంధముగా ఒక పాలిటెక్నిక్‌నుస్థాపించాలని సలహా యిచ్చారు.

కాలేజికమిటీ అధ్యక్షుడు శ్రీ దాసగోవిందయ్య శెట్టి ముఖ్యమంత్రికి తదితర ప్రముఖులకు స్వాగత పత్రములు సమర్పించారు. కార్యదర్శి శ్రీ కట్టా లక్ష్మీ నారాయణశెట్టి నివేదికను సమర్పించారు.

ప్రిన్సిపాల్ శ్రీ కె. సుబ్రహ్మణ్యం వందన సమర్పణ చేశారు. వచ్చే ఏడాది నుండి పాలిటెక్నిక్ ప్రారంభించుటకు తీవ్రంగా కృషి చేస్తామని శ్రీ కట్టా వెంకట శేషయ్య చెప్పారు.

నాగలాపురం వేదనారాయణ స్వామి దేవాలయపునరుద్ధరణ

దేవాదాయమంత్రి శ్రీ పి.వి.నరసింహారావు వివరణ

(స్వకీయ విలేఖరి)

తిరుపతి, సెప్టెంబర్ 25: నాగలాపురంలోని వేదనారాయణస్వామి దేవాలయ పునరుద్ధరణ పనిని తిరుపతి దేవస్థానంవారే ప్రారంభిస్తారని, ఐదారు లక్షల రూపాయల ఖర్చులో అవసరమైన మరమ్మతులు పూర్తి చేసి ఆలయమును బాగు చేయవచ్చునని రాష్ట్ర దేవాదాయ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు చెప్పారు.

వేదనారాయణ స్వామి దేవాలయమును మొట్టమొదటి సారిగా మంత్రి శ్రీ నరసింహారావు గత బుధవారం సందర్శించారు. ఆ సందర్భంగా తమకు సమర్పించిన వినతి పత్రానికి, సమాధానమిస్తూ, త్వరలో చర్యలు ప్రకటించబడనున్న దేవాదాయ బిల్లులో తిరుపతి దేవస్థానం యాజమాన్యం క్రిందకు ఈ దేవాలయము చేర్చబడినదని మంత్రి చెప్పారు.

ఉత్సవాలు జరుపుతూ పరిసరప్రజలను ఆకర్షించి దేవాలయం తన పూర్వ స్థితిని అందుకొనేటట్లు చేయాలని ఆయన సలహా యిచ్చారు. అపూర్వ శిల్పములతో, అనేకమైన ప్రతిమలతో, అతి ప్రాచీనమైనదీ దేవాలయం పేరు బడి శిథిలావస్థలో నుండటం విచారకరమని, ఇప్పటికైనా దీని బాగు పరచడానికి కొందరు ముందుకు రావడం సంతోషించ దగిన విషయమని చెప్పారు. ఇక ఎవరి అభ్యర్థనా లేకుండానే, తిరుపతి దేవస్థానం ట్రస్టు బోర్డు తమ బాధ్యతగా అవసరమైన పనులు చేస్తారని తెలిపారు. మంత్రిగారి వెంట అసిస్టెంటు కమీషనరు శ్రీ సూర్యారావు కూడా వున్నారు.

దేవాలయ ట్రస్టీ, అర్చకులు మంత్రిగారికి పూర్ణకుంభముతోడ, దేవాలయ మర్యాదలతోను స్వాగతం చెప్పారు.

దేవాలయంలోని అపూర్వమైన శిల్ప ప్రతిమలు, 12 మంది అన్వారుల సీతా ప్రమ్మా మొదలగు దేవతల విగ్రహములను మంత్రిగారికి చూపారు. వైష్ణవదేవాలయపు గర్భగుడి ప్రాకారంలో నలువైపులా వున్న అపూర్వ శిల్పములు మరెక్కడా లేవని, యివి శివాలయములలోనే వున్నవని తెలిపారు.

తిరుపతి దేవస్థానము వారిచ్చిన రు 15 వేలతో జరుగుతున్న మరమ్మతులను మంత్రి చూచారు.

సమితి అధ్యక్షుని ఆటంక పర్సినట్టు ఆరోపణ

హైకోర్టుచే డాక్టర్ విడుదల

హైదరాబాద్, సెప్టెంబరు 23: నల్గొండ జిల్లాలోని పాదిలి పంచాయతీసమితి అధ్యక్షుడు జిల్లాబోర్డు చట్టం ప్రకారం తన విధులను నిర్వర్తిస్తుండగా ఆయనను ఆటంకపరచారన్న అరోపణ నుంచి ఒక డాక్టర్‌ను విడుదల చేస్తూ, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ గోపాలరావు ఎక్బోటే నిన్న తీర్పు ఇచ్చారు.

డాక్టర్‌ఆయనను దడ్డగించినప్పుడు, సమితి అధ్యక్షుడు చట్టం ప్రకారం తన విధులను నిర్వర్తించడంగాని, చట్టంఇచ్చిన అధికారాలను అమలు చేయడంగాని చేయడంలేదని వ్యాయమూర్తి తమ తీర్పులో పేర్కొన్నారు.

డాక్టర్ ఆదినారాయణను మరుసటి అనుపత్రినుంచి జిల్లాపరిషత్ అధ్యక్షుడు బదిలీ చేశారు. కాని దేశీయ వైద్యానికి సంబంధించిన ప్రత్యేకాధికారి పదవిలోని తాత్కాలికంగా నిలుపుదల చేశారు.

సమితి అధ్యక్షుడు కోరినప్పటికీ, ప్రత్యేక కోర్టులో తమ పాత ఉత్తర్వులను మార్చు చేశారు. దానిపై మరో డాక్టర్‌ను చార్జిని అప్పగించి అనుకి అనుపత్రి తాళాన్ని బద్దలు చేయడానికి సమితి అధ్యక్షుడు ప్రయత్నించాడు. ఆయన తాళాన్ని బద్దలు కొడుతూండగా, ఆయనను డాక్టర్ ఆదినారాయణ అడ్డుకొన్నారు.

దానిపై సమితి అధ్యక్షుడు క్రిమినల్ కేసు పెట్టాడు. ప్రథమిక కోర్టు యీ వేరాన్ని విచారించి, డాక్టర్‌ను దోషిగా నిర్ణయించి ఆయనకు రు. 20 జరిమానా, అది చెల్లించని పక్షంలో ఒక వారం కారాగారవాస శిక్ష విధించారు. ఈ ఉత్తర్వును జిల్లా కోర్టులో అపీలు చేశారు.

తాళాన్ని బద్దలు కొట్టడానికి సమితి అధ్యక్షుడు ప్రయత్నించాడన్న విషయం ఆయన సాక్ష్యంపల్లనే బుజువయిందనీ, ఆ పనిలో నిందితుడు అడ్డుకొనడం, జిల్లా బోర్డు చట్టం ప్రకారం నేరంకాదనీ శ్రీ ఎక్బోటే తమ తీర్పులో తెలిపారు.

నాగప్రాంతంలో గిరిజాలోరాణి, సైన్యం తొంగుబాటు

కోహిమా, సెప్టెంబరు 25: గ్వైడాల్లో రాణి తన స్వంత సైన్యాన్ని రద్దు చేశారు. రాబిన్‌హుడ్ రీతి వస్త్రాలంకారాలికి స్వస్తి చెప్పారు. నాగారాష్ట్రం రాజధాని కోహిమా వాతావరణానికి పరిపాటయే జీవితమార్గం ఏర్పరచు కొన్నారు.

నాగారాష్ట్రంలో గ్వైడాల్లో రాణి స్వంత సైన్యంలో పనిచేస్తున్న 308 మంది నిన్న కోహిమాలో తమ ఆయుధాలతో సహా లొంగిపోయారు. కోహిమా కొండప్రాంతం రాణికి బలమైన కేంద్రం. వారిని వారి రహస్య స్థలంనుంచి వెలికి తెచ్చింది ఆమె.

ఏకప్రత్యేక సమావేశంలో రాష్ట్రపునర్వాసన శాఖ ఉపమంత్రి శ్రీ జిహోకేసూ రాణి సైన్యం ఆయుధాలను స్వీకరించారు. రాణి నిర్ణయాన్ని ఆయన మెచ్చుకొన్నారు. తమ అనుచరులను రాజ్యాంగ బద్ధమైన సంస్థలోనికి రాణి అభిలషించడం ఆనందదాయకమన్నారు. వారి పునరావాస బాధ్యతను ప్రభుత్వం వహిస్తుంది.

రాణి సైన్యం రద్దుతో నాగా ప్రాంతంలో శాంతిభద్రతలు అంతరిస్తాయి.

దాదాపు 35 సంవత్సరాల క్రితం గ్వైడాల్ రాణి బ్రిటిష్ కారులను ఎదిరించారు. విప్లవం జరిపినందుకు అమెను చాలా సంవత్సరాలు కారాగారంలో వుంచారు. భారత దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించగానే ఆమెను విడుదల చేశారు.

రాణి తన అనుచరులు వుండే ప్రాంతాన్ని ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చెయ్యాలనిలోగడ కోరివున్నారు. అది బహుశా సాధ్యం కాక పోయినప్పటికీ ఆప్రాంతంలో అభివృద్ధి కృషి కొనసాగించగలరని తెలుస్తున్నది.

శ్రీకాకుళం జిల్లాలో ముఖ్యమంత్రి బలం పెరుగుదల

ఇచ్ఛాపురం యువజన నాయకుని ప్రకటన

ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 23: ఇచ్ఛాపురం తాలూకా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ పాకల శంకరరావు ఈ క్రింది విధంగా ప్రకటన చేస్తున్నారు:

"సంజీవరెడ్డి వర్గాన్ని సమర్థిస్తూ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎల్. లక్ష్మణదాసు చేసిన ప్రకటనకు శ్రీకాకుళం జిల్లా ప్రజలు ప్రత్యేకించి జిల్లాలోని కాంగ్రెస్ కార్యకర్తలు, చాలా విస్మయం చెందారు. శ్రీ లక్ష్మణదాసును తమ పైపు త్రిప్పుకొనేందుకు సంజీవరెడ్డి వర్గంవారు ఆయనకు ఏదో ఆశ చూపించినట్లు కాంగ్రెసు వాదులు భావిస్తున్నారు. శ్రీ లక్ష్మణదాసు సయోధ్య వర్గం వైపు తిరగడంవల్ల, అంత వరకు ఆ వర్గంలోని ముగ్గురు పి. పి. సి. సభ్యులు వారినుంచి విడిపోయి, ముఖ్యమంత్రి వైపు తిరిగారు. ఇందువల్ల ముఖ్య మంత్రికి బలం మరి కొంత పెరిగింది.

జిల్లాలోని 16 మందిలోను ముఖ్యమంత్రిని సమర్థిస్తున్నవారి సంఖ్య పది. ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి అన్ని వర్గాల ప్రజలు బలపరుస్తున్నారు.

జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ టి. శ్రీరాములు నాయుడు వాయకత్వంలో జిల్లాసంఘం అభివృద్ధి పథంలోంది. ఈమధ్య ఆప్రదేశంలో కాంగ్రెసువాదులు కూడా ఐకమత్యంగా వ్యవహరిస్తున్నారు."

కడప జిల్లాకు తగిన పరిశ్రమ

అధికారమంత్రి సూచన

కడప, సెప్టెంబర్ 26: కడప జిల్లాకు తగిన పరిశ్రమ నొకదానిని యీ అర్థిక సంవత్సరాంతంలోగా స్థాపించవలసినదిగా రాష్ట్ర ఆర్థిక, పరిశ్రమల శాఖ మంత్రి డా. ఎం. చెన్నారెడ్డి జిల్లాపరిషత్ అధ్యక్షునికి సూచించారు.

కడప డిస్ట్రిక్టు మునసబు కోర్టులో

O. S. 158/1966

వాది: యరనాగు రుద్రారెడ్డి, Son of బుడ్డారెడ్డి, పంచాలవర్గము, పులివెందుల తాలూకా. ప్రతివాది: దుగ్గనపల్లి కుర్మయ్య S/o రసూల్‌సాహెబ్, జమ్మలమడుగు తాలూకా పెనికలపాడు గ్రామం.

దావా నోటీసు under Or 5 Ru 1 of C. P. C.

వాది ప్రతివాదిపై ప్రామిసరీనోటు బటీ రు. 512-90 పై పంచాయతీ దావాను తాఖలు చేసుకొనియున్నారు. కావున ప్రతివాదికేవిధమైన ఆక్షేపణ లున్నయెడల 5-10-1966 వ తేదీకి పై కోర్టుకు హాజరై తెలియకొనగలరు. లేనిపక్షాన ఏకపక్షముగా తీర్పునీయబడును.

సి. చంద్రశేఖరరెడ్డి, వాది అడ్వకేటు.

సునీల్ దాస్ కేసులో మణియేన్ ప్రమేయ వివరణ

బొంబాయి, సెప్టెంబరు 25: గూడచారి చర్యలకు సంబంధించిన మోహన్ చౌధురి సునీల్ దాస్ కేసు విషయంలో సంబంధం ఉన్న వ్యక్తి అని భారత కాంగ్రెస్ సభ్యుడు శ్రీ మణియన్ మేనమామ. సునీల్‌దాస్ ఇంటిలోదొరికినట్టుగా శ్రీ మణియన్‌కు ఉన్నారని సంయుక్త సోషలిస్టు పార్టీ నాయకులు, పార్టీసభ్యులు బయటపెట్టారు. శ్రీ మణియన్ పేరిట జరిగిన ఉత్తరాలకు సమాధానాలు వారు పంపినవి కైత్రోబోర్డు ప్రతులలోనివి.

కైత్రోల సామర్థ్యం

హైదరాబాద్, సెప్టెంబరు 26: కైత్రోల పనితనాలను అంచనా వేయడానికి ప్రజలకు, కైత్రోల ఉపకరణాలందు ఉపయోగ పరుచుట, అందుకు అవసరమైన సూచనలు యిచ్చుట వారా ఆంధ్రప్రదేశ్ కైత్రోబోర్డు ప్రణాళికలో

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పేలం నోటీసు/టెండరు నోటీసు

శ్రీకాకుళం పాలెమ్ డివిజనుకు సంబంధించి 1966—67 సంవత్సరానికి బకాయిలున్నవి, ఇవి పేలంలోనే స్మార్టీలు, పంచదారకు, పాలిపుడి కూపుకు, చిల్లర వర్తకానికు సంబంధించిన పూనింగు చేయగా వచ్చిన 50 బండ్ల వంటచెరకు 7-10-66 తేదీ మధ్యాహ్నం 1 గంటకు డిప్టీ కిక్టు పారెస్టు ఆఫీసు శ్రీకాకుళంలో డిప్టీ కిక్టు పారెస్టు ఆఫీసరు లేక వారిచే నియమింపబడినవారు తెరచుదురు. యితర వివరములకు డిప్టీ కిక్టు పారెస్టు ఆఫీసరుతోగాని లేక ఆ కార్యాలయంలోగాని వ్రయముగా గాని లేక పోష్టు ద్వారాగాని సంప్రదించవలసినదిగా కోరడమైనది.

(సం) డి. పి. చౌదరి,

శ్రీకాకుళం, 11-9-66 || డిస్ట్రిక్టు పారెస్టు ఆఫీసరు, శ్రీకాకుళం.

శ్రీ వెంకటేశ్వర ఆర్ష సంస్కృతి సదస్సు వార్షికోత్సవములు

(తేది 2—10—1966 నుండి 4—10—1966 వరకు)

తిరుమల, తిరుపతి దేవస్థానములవారు తేది 2-10-66 నుండి 4-10-66 వరకు శ్రీ వెంకటేశ్వర ఆర్ష సంస్కృతి సదస్సువార్షికోత్సవములు తిరుమలలో జరుపుచున్నారు. ఈ సందర్భములో తేది 2-10-66 తేదీ ఉదయము 4-30 గంటలకు సదస్సు ప్రారంభింపబడును సమయము తిరుమల శ్రీవారి దేవస్థానములో నున్న వేదపండితులు పాల్గొనగా ఋగ్వేద, యజుర్వేద, మరియు సామవేద క్రమాపాఠీ అందరిని పారాయణ నందు రవాస్యాతిత అధ్యయనము చేయువారిని హాజరు కావలసినదిగా అర్థిస్తున్నారు. అట్లు హాజరైన వారి కందరికి తగిన రీతిగా సంభావనలు యిచ్చి గౌరవించెదరు.

ఈ విధముగా వచ్చి పాల్గొనవారికి టి. టి. దేవస్థానములవారుకాపోకకు ఛార్జీలు కూడా యీ క్రింది విధముగా యిచ్చెదరు:—

1. విజయవాడనుండి తిరుమలకు మరియు తిరుమలనుండి విజయవాడకు.
2. మద్రాసునుండి తిరుమలకు మరియు తిరుమలనుండి మద్రాసుకు.

సదస్సు ప్రవేశమునందు పాల్గొనగోరువారందరు యీ క్రింది ప్రదేశములలో గల టి. టి. డి. ఇన్‌ఫర్మేషన్ సెంటరులలో 1-10-66 తేదీన ఉదయము 8 గంటలకు తమ పేర్లు యిచ్చునిలిగా కోరడమైనది.

* మ్యూజియం కోడ్.

విజయవాడ—3.

లేక

* నెం. 19, రాయపేట హైరోడ్ మద్రాసునందు మ॥ 12 గంటలకు

(తే 1—10—66 దీని)

తిరుమల తిరుపతి దేవస్థానములవారి ఆర్ష సంస్కృతి సదస్సులో ఒక విభాగముగా తేది 5-10-66 నుండి 8-10-66 తేది వరకు "అఖిల భారత సర్వ శాఖీయ సదస్సు" తిరుమల (బాలాజీ క్షేత్రము) నందు జరుపబడును. బుజ్, ఝజ్జార్, వేదములు కలిపి పాడుగా పేర్కొన ఘనపాఠములున్న కొతరు పాడువేదములో ఏదాంతం, ఛాందోగ్యము వరకన్ను, మరియు మధ్యార్థ్యశాస్త్రీక, ఏప్రాంతం, పూర్తిగా లేక కొంతవరకు ఉచ్చరించు విధము, మరియు ఇతర వేదములో నిరణయువియు తొలుపుచుకొన్నవారు గావచ్చిన సమగ్ర పండితులు ఇచ్చు ఇంటర్వ్యూలో పాల్గొనగోరబడుచున్నారు. గురుకుల పద్ధతిలో విద్యార్థులకు అధ్యయనము జరిపి మరి గురువులకు కూడా తమ విద్యార్థులతో యీ ఉత్సవమునందు పాల్గొనగోరడమైనది. గ్రామ వేద పాఠశాల, ఒక ఉపాధ్యాయిని, మరియు ఒకటిలేదా రెండు శాఖలున్న పాఠశాల, శాఖకు ఒక విద్యార్థి వంతున, రెండు శాఖలకంటే మించి లేకున్న పాఠశాల. ఆ ఒకటి లేక రెండు శాఖలకు యిద్దరేసి విద్యార్థులను పంపగోరబడుచున్నారు. పై అర్హులగల వారిలో కొందరికి ఆహ్వాన పత్రికలు స్వయముగా దేవస్థానమువారే పంపుచున్నారు. పై అర్హులగలవారు, తమకు దేవస్థానమువారు ఆహ్వాన పత్రికల పంపుటకు హాజరుకాని పక్షమున, తప్పక పోవలసి గోరుచున్నారు. ఆహ్వానితులు కందరికీ రాక పోయిన రెడ్డి ధర్మిలు మరియు సంభావన క్రింద మొత్తముగా డబ్బు చెల్లించబడును. భోజన, నివాస వసతులన్ను ఏర్పాటు చేయబడును.

టి. టి. దేవస్థానములు.

లక్షా పాతికవేల మొక్కల ప్రసారం

శ్రీశైలం, సెప్టెంబరు 26: తంతి తపాలాశాఖవారు ఇక్కడ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన తంతి కార్యాలయం ఏ. ఐ. పి. సి. పనూ పేరం రెండురోజులలో అల్పపాతికవేల మొక్కలను ప్రసారంచేసింది. తపాలా కార్యాలయం సుమారు 4వేల ఉత్తరాలను రవాణాచేసింది.

నారాయణవరం కల్యాణ వెంకటేశ్వరస్వామి దేవాదాయమంత్రి సందర్శన

తిరుపతి, సెప్టెంబర్ 21: ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖామంత్రి శ్రీ పి. వి. నరసింగరావు గత బుధవారం నారాయణవరం శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయమును సందర్శించారు. మంత్రి గారిని తిరువీధుల మండి దేవాలయ మర్యాదలతో ఆహ్వానించి (బట్టలు దేవాలయంకు తీసుకొన్నారు. దేవాలయం దగ్గర అర్చకులు పూర్ణకుంభముతో స్వాగతం పలికారు. ఇటీవల పునర్నిర్మితములైన స్వామివారపద్మావతి మరియు గరుడస్తంభములను మంత్రిగారు పరిశీలించారు. స్థానిక ప్రజలు ఆలయపురుషులు నిత్య నైవేద్య ఉత్సవములు జరుపుతూ దేవాలయ పూర్వపు పవిత్రత, ప్రతిష్ఠ, ప్రతిభలను కాపాడు కొంటూ వచ్చినందులకు అందరినీ మంత్రి అభినందించారు.

త్వరలో ప్రకటింపనున్న ఆంధ్రప్రదేశ్ దేవాదాయ సూచన చట్టం ననుసరించి తిరుపతి దేవస్థానం యాజమాన్యం క్రిందికి రానున్న నారాయణవరం కల్యాణ వెంకటేశ్వర దేవాలయమును శక్తిగా వైభవంగా నిర్వహింపబడుటకు అన్నిఅవకాశములు కలుగునని వెంకటేశ్వరస్వామి దేవాలయమునకు సన్నిహితమైన యీ ప్రాచీన దేవాలయం భవిష్యత్తు బాగుంటుందనే ఆశాభావం వెల్లడించారు.

తిరుపతి దేవస్థానం వారు ప్రతి సంవత్సరం యీ దేవాలయమునకు 2 వేల రూపాయలు ఉత్సవముల నిర్వహణకు యిస్తున్నారు. మంత్రిగారివెంట దేవాదాయశాఖ అసిస్టెంటు కమిషనరు తిరుపతి శ్రీ సూర్యారావు గారు కూడా చేశారు. (స్వ॥)

కడప జిల్లాకు తగిన పరిశ్రమ

అధికారమంత్రి సూచన

కడప, సెప్టెంబర్ 26: కడప జిల్లాకు తగిన పరిశ్రమ నొకదానిని యీ ఆర్థిక సంవత్సరాంతంలోగా స్థాపించవలసినదిగా రాష్ట్ర ఆర్థిక, పరిశ్రమల శాఖ మంత్రి డా. ఎం. చెన్నారెడ్డి జిల్లాపరిషత్ అధ్యక్షునికి సూచించారు.

కడప డిస్ట్రిక్టు మునసబు కోర్టులో

O. S. 158/1966

వాది: యరనాగు రుద్రారెడ్డి, Son of బుడ్డారెడ్డి, పంచాలవర్గము, పులివెందుల తాలూకా. ప్రతివాది: దుగ్గనపల్లి కుర్మయ్య S/o రసూల్‌సాహెబ్, జమ్మలమడుగు తాలూకా పెనికలపాడు గ్రామం.

దావా నోటీసు under Or 5 Ru 1 of C. P. C.

వాది ప్రతివాదిపై ప్రామిసరీనోటు బటీ రు. 512-90 పై పంచాయతీ దావాను తాఖలు చేసుకొనియున్నారు. కావున ప్రతివాదికేవిధమైన ఆక్షేపణ లున్నయెడల 5-10-1966 వ తేదీకి పై కోర్టుకు హాజరై తెలియకొనగలరు. లేనిపక్షాన ఏకపక్షముగా తీర్పునీయబడును.

సి. చంద్రశేఖరరెడ్డి, వాది అడ్వకేటు.

పూర్వపు వార్తలు

హైదరాబాదు

హైదరాబాదు, సెప్టెంబర్ 26:

1. తెల్లజొన్నలు.	
2. పచ్చజొన్నలు.	
3. పచ్చజొన్నలు.	
4. పసుపు	124/126
5. కందులు.	80/87
6. ఎర్రకందులు (చిన్నవి)	75/80
7. పెసలు	98/102
8. మినుములు	115/120
9. అలసలు	
10. శనగలు	160/162
11. ఉలవలు	80/85
12. బెల్లము	60/75
13. మిరప	480/610
14. చింతపండు	130/170
15. ఉలిగడ్డ	36/42
16. గోధుమలు	140/145
17. ఎర్రగోధుమలు	100/105
18. పొట్టుగోధుమలు	125/130
19. కుసుమలు.	115/120
20. నువ్వులు.	190/230
21. జాతిపత్రి.	150/170
22. ఇరాకిపప్పు. పెద్దది	245/250
23. ఆముదాలు	130/136
24. ఎతి గంజలు	76/83
25. మంచినూనె	42.50/43
26. పెద్దకందిపప్పు	116/118
27. చిన్నకందిపప్పు	106/110
28. మినపప్పు.	150/152
29. పెసరపప్పు	134/135
30. శనగపప్పు	
31. సిరిశనగపప్పు	120/123
32. ఉప్పు.	
33. ధనియాలు	150/250
34. ఇలాకాయ	80/130

వెండి మార్కెట్

హైదరాబాదు సెప్టెంబర్ 26: సముద్రాల రాయవులంగారి తండ్రదయ వెండి బంగారం వర్తకులు వీధియాబజార్ హైదరాబాదు ఫోన్ నంబర్ 43080.

1. వెండి 1 కిలోగ్రాము:	355.00
2. వెండి 10 గ్రాములు:	3.65

మద్రాస్ మార్కెట్

మద్రాసు, సెప్టెంబర్ 26:

వెండి ధరలు

వెండి కిలోగ్రాం	రు. 373.00
వెండి చిల్లరధర 10 గ్రాములు	రు. 3.75

బంగారం ధరలు

(14 క్యారెట్ల బంగారం)

10 గ్రాములు.	రు. 84.00
1 గ్రాము చిల్లరగా	9.00

నేరుశెనగ నూనె

మద్రాసు గిడంగివీధి చిల్లరగా

100 కిలోగ్రాములు. రెడి	రు. 382.00

నేరుశెనగి కాయలు

కోయంబాండల్ 80 కిలోగ్రాం	
వామినల్	రు. 143.00

అముదం

100 కిలో గ్రాం	
తిరువల్లూరు.	రు. 365.00

కొబ్బరినూనె

క్వీన్ యం. యస్. మార్కు	
టిన్ 1కి 16.06 కి.గ్రాం	80.50
ఆరోస్ ,,	రు. 79.50
రాజా ,,	రు. 79.50

నేరుశెనగ పిండి

—(72కిలో గ్రాములబస్తా	రు. 42.00

కర్నూలు, సెప్టెంబరు 26: ఇక్కడ మించిన బజారులో స్టేట్‌బ్యాంకు బజారు బ్రాంచి కార్యాలయానికి మొన్న కలెక్టరు శ్రీ కె. వి. నటరాజన్ ప్రారంభోత్సవం జరిపారు.

ఆకాశవాణి

తెలుగులో వార్తలు, ఉ॥ 7, మ॥ 1—50, సా॥ 7

ఆంగ్లంలో వార్తలు, ఉ॥ 8, మ॥ 1—30, సా॥ 6, రా॥ 9

బుధవారం, సెప్టెంబర్ 28

హైదరాబాదు—ఎ

405.4 మీటర్లు

ఉ. 6—00 వందేమాతరం 6—10 భక్తి రంజని 6—45 సూక్తిముక్తావళి 6—50 (విజయవాడనుండి రిలే) 7—15 కె. డి. కటకర్: ఖయాల్ 8—30 బల్వంత జోషినవరోడ్ 9—00 వాతావరణ సూచన 11—45 ఉన్నత పాఠశాలలు (ఉర్దూ) మ. 12—30 (విజయవాడనుండి రిలే) 1—00 మహిళా సమాజం 1—40 చిత్రవడ్సే 2—00 లలిత సంగీత్, 2—20 కన్నడ పాటలు.

సా. 5—30 స్థానిక ప్రకటనలు 5—35 లలిత సంగీతం 5—50 వ్యవసాయం 6—05 ప్రాంతీయ వార్తలు (ఉర్దూ) 6—25 ముఖ్య ప్రకటనలు, విరామ సంగీతం 6—30 వ్యావసాయిక విషయాలు 7—15 డిట్టి 7—20 భారత దర్శనం 7—35 చిత్రసీమ 7—45 కాలచక్రం 7—55 పరామ సంగీతం 8—00 (విజయవాడనుండి రిలే) 8—00 ప్రేదేశిక సంగీత్ 9—50 కె. డి. కటకర్ ఖయాల్ 10—00 సమరస్ 10—40 ప్రసార సమాప్తి.

హైదరాబాద్—బి

416.7 మీ

ఉ. 6—00నుండి 11—00 వరకు మ॥ 11—55 నుండి 12—00 వరకు (60.98 మీ)

ఉ. 6—30 నుండి 9—15 వరకు (41.32 మీ)

మ॥ 11—55 నుండి మ॥ 4—30వరకు (60.98 మీ)

సా. 6—40 నుండి రా॥ 11—00వరకు

ఉ. 6—00 వందేమాతరం 6—05 గోపతి కృష్ణమూర్తి 6—35 నేటి కార్యక్రమ వివరణ, వాతావరణ సూచన, 6—45 తుడిప్పాడలోగల 6—55 అరుల్ వాక్కు 7—00 బజారుధరలు

"ఒక్క దేశము, ఒక్క కట్టు"గా కాంగ్రెస్‌పార్టీ పురోగమనం

ఇందిరాగాంధీ ఉద్బోధ: ఎన్నికల ప్రణాళికకు ఏ. ఐ. సి. సి. ఆమోదం

శాస్త్రినగర్ (ఎన్నికులం), సెప్టెంబర్ 26 :

అఖిల భారత కాంగ్రెస్ సంఘ సమావేశం, నిన్న ఇక్కడి పార్టీ ఎన్నికల ప్రణాళికను ఏకగ్రీవంగా ఆమోదించటం ద్వారా ఎన్నికల ప్రచారానికి వేదిక సిద్ధం చేసింది.

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి యీ సమావేశంలో ప్రసంగిస్తూ, ప్రణాళికా కార్యక్రమాలను జయప్రదంగా అమలు ఉండేటట్లు కాంగ్రెస్‌వాదులు "ఒక్క దేశము, ఒక్క కట్టు"అనే భావంతో వ్యవహరించటం ద్వారా మంచి మెజారిటీతో ఎన్నికలను గెలువ వలసినదిగా ఉద్బోధించారు.

బ్యాంకులను జాతీయం చేయాలన్న కోర్కెను సూటిగా ప్రస్తావించక పోయినప్పటికీ, ఆ విషయాన్ని మనస్సులో పెట్టుకొని ప్రస్తుతం ప్రభుత్వ అజమాయిషీలో ఉన్న పరిశ్రమలు, సంస్థలు సవ్యంగా పనిచేసేటట్లు ముందు చూడాలనీ, దురదృష్ట వశాత్తు, వీటిలో కొన్ని ఆశించినంత సమర్థంగా పనిచేయటం లేదనీ ప్రధానమంత్రి చెప్పారు.

ఈ రెండురోజుల చర్చలో సభ్యులు చేసిన ముఖ్యమైన మాటలను ఉట్టంకిస్తూ శ్రీ గుల్జారీలాల్ నందా ప్రతిపాదించిన సవరణలతో ఎన్నికల ప్రణాళికను అఖిలభారత కాంగ్రెస్ సంఘ సమావేశం ఆమోదించింది. చర్చలో ప్రతిపాదించబడిన మొత్తం 66 సైనులకు సవరణలను ఉపసంహరించుకోవటం జరిగింది. ఏ. ఐ. సి. సి. సమావేశం నిన్న సాయంత్రం ఆరైంది. స్థానిక సమస్యలపై 'లగ్రావా' ఉన్నప్పటికీ, ప్రతిక్షాలు డౌన్‌పై ఎంత త్రొక్కుతున్నప్పటికీ దేశం యావత్తూ కాంగ్రెస్ అండన నిలిచి ఉన్నదని శ్రీమతి గాంధి తుదకు యీ ప్రసంగంలో సుస్పష్టం చేశారు.

బ్యాంకుల జాతీయకరణ, యీ చర్చలో ప్రముఖంగా పాడనూపినప్పటికీ ప్రధానమంత్రి గాని, ఎన్నికల ప్రణాళికను ప్రతిపాదించిన శ్రీ నందాగాని యీ విషయాన్ని సూటిగా ప్రస్తావించి ఉండలేదు.

అయితే శ్రీమతి గాంధి యీ విషయాన్ని మనస్సులో పెట్టుకొని "మన అజమాయిషీ క్రిందఉన్న సంస్థలు"సమర్థంగా పనిచేసేట్లు ప్రభుత్వం ముఖ్యంగా చూడవలసి ఉంది. ప్రజలలో అన్నివర్గాల వారికీ సమాజపరంగా అవకాశాలు అభించ చేయటానికి పరపతి తదితర సౌకర్యాం నిర్వాహకులు ఎలాంటి చర్యలు అవసరమయ్యేదీ తరువాత చూసుకుందాము" అన్నారు.

ప్రతిపక్షాల ప్రచారం చూచి కాంగ్రెస్ వారులు బెదరిపోకుండా దేశంయొక్క పురోభివృద్ధి కోసం సమైక్యతతోను, దృఢనిశ్చయంతోను కృషి చేయవలసినదిగా ప్రధానమంత్రి కోరారు.

"ఏదో స్థానికమైన విస్ఫు చిన్న విషయాలపై ఒక్కొక్కప్పుడు ప్రజలకు కోపం వచ్చినా దేశల యావత్తూ మన అండన ఉన్నదన్న సంగతి నాకు తెలుసు. నేను విషయాన్ని అనుభవం ద్వారా గ్రహించాను" అని ఎన్నికల ప్రణాళిక ముసాయిదాపై చర్చలో జోక్యం చేసుకొని ప్రధానమంత్రి చెప్పారు.

గత 19 సంవత్సరాల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం సాధించిన విజయాలను ఉదహరిస్తూ, అదే సమయంలో కొన్ని లోటుపాట్లు, వైఫల్యాలు గూడా ఉన్నప్పటి విషయాన్ని ఆమె విస్పష్టంగా ఒప్పుకున్నారు. అయితే వీటిని గోరంతలు కొండంతలు చేయరాదన్నారు. ఈ పొంపాట్లు చిక్కులు ప్రభుత్వం చేసినవి కావనీ, దేశం యొక్క పురోగమనంలో యివి తటస్థించాయనీ ఆమె అన్నారు.

శ్రీ కామరాజ్ నాయకత్వంలో మనమంతా ఏకమై దేశం మొత్తాన్ని ముందుకు తీసుకు పోవటానికి హాలా దృఢసంకల్పం చర్యలు తీసుకోవలసి ఉన్నదని ప్రధానమంత్రి చెప్పారు.

భారతదేశం లాంటి సువిశాలమైన దేశం ఎంత బృహత్ సమస్యలను ఎదుర్కొనవలసి ఉండేది గుర్తించవలసినదిగా ప్రజలను కోరుతూ మంత్రతంత్రం లాంటివి ఒక్క ఏడ్డవా ఉంటే తప్ప ఉన్న పాలంగా మనలు జరగటం సాధ్యం కాదన్నారు.

కాంగ్రెస్‌పార్టీ 80 కంటున్నరలు భారత ప్రజలతో కలసి ఎదుగు ఉన్నదని చెప్పుతూ, అది ఒక పెద్దచెట్టు లాగ ఎంతకాలాల చరిత్రల పూర్వపు పునాదిపై గూడా వర్ధిల్లవలాలనీ, పుంజీభూతమై ఉన్నదని ఆమె చెప్పారు. బాంధ్ర ప్రజలకు కాంగ్రెస్ పార్టీలో ఉన్నటికీ విశ్వాసం ఉన్నదని ఆమె చెప్పినప్పుడు సభ అంతా హర్షధ్వానాలతో మారుమ్రోగిపోయింది.

'స్వశక్తితో నిలబడాలి'

విదేశ సహాయాన్ని గురించి వత్తిడులను గురించి జరుగుతున్న వివాదాలను ప్రస్తావించి "మనము మన కాళ్ళ మీద నిలబడి మన అవసరాలను పోర్చుకోవటం తప్పనిసరిగా మన పద్ధతిలో కృషిచేయాలి. అంతమాత్రం చేత వెలుపలివారి సహాయపడటం చెడ్డదని చెప్పే శిక్షణను, శాస్త్రీయ విజ్ఞానం పరిశోధనలు ఉన్నాయి. వాటిని మన లాభానికి ఉపయోగించుకోవచ్చు. ప్రపంచంలోని అనేక దేశాలతో భారతదేశం స్నేహ సంబంధాలు కలిగివుంది" అన్నారు.

ప్రతిపక్షాల 'హిట్లుసుపదతులు'

ప్రతిపక్షాల ప్రచారపు ఎత్తులను వివరిస్తూ "ఒక ప్రకటన చేయటం—అది ఎంత తప్పుగాని, అతిశయోక్తులతో కూడినదిగాని అయినా—దానిని మళ్ళీ మళ్ళీ పునరుక్తి చేయటం— యిదంతా హిట్లర్ ఎక్కు. ఈ రోజుల్లో యిక్కడ యిదే జరుగుతున్నది" అన్నారు.

ఉత్పత్తి పెంచుకుండా అధిక ధరలు అవి కొరతలాంటి సమస్యలు పరిష్కారం కావనీ, ప్రతిక్షాలు ప్రేరేపిస్తున్న సమ్మెలు, క్రమశిక్షణ రాహిత్యాలు మొత్తానికి సమగ్ర వృద్ధికి ప్రతిబంధకమనీ శ్రీమతిగాంధి చెప్పారు.

మతాన్ని రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించరాదన్నారు.

"మనము ఒకటిగా ఆలోచించాలి. ఒకే కట్టుగా మనము ముందుకు పోగాలి. ఒక్క దేశము, ఒక్క కట్టు అనే లక్ష్యాన్ని మనము అచరిద్దాము" అని శ్రీమతి గాంధి ఉద్బోధించారు.

వ్యవసాయానికి ప్రాధాన్యం ఇవ్వవలసింది

అల్పసంఖ్యాకవర్గాలవారి పిల్లలకు పాఠ మికదశలో మాతృభాషలో విద్యాబోధన లభింప జేయవలసిన బాధ్యత ప్రభుత్వమీదఉన్నదని శ్రీ మిశ్రా అన్నారు.

ఎన్నికల ప్రణాళిక మొదటి రోజులో వ్యవసాయాన్ని గురించి ఆహార వ్యవసాయాన్ని గురించి పుస్తకించవలసిందని పొరబడి రవీ బిక్‌సింగ్ (పంజాబ్) సూచించారు.

శ్రీమతి శారదాముఖర్జీ మాట్లాడుతూ వ్యవసాయోత్పత్తి పెంపొందించేందుకుగాను హెక్టు పంట్లతో ప్రభుత్వ వ్యవసాయక్షేత్రాలను పెంచవలసినదిగా ఆమె అన్నారు.

ఎన్నికల ప్రణాళిక ముసాయిదాపై చర్చలో పాల్గొని ఆమె ఈ విధంగా అన్నారు.

"ఇదివరకు ఎన్నికల ప్రణాళికలు ఎన్నికల సమయంలో ఎక్కువగా ఉపయోగించేవారు. ఇప్పుడు ఎన్నికల ప్రణాళిక ఎక్కువ కాలం ఉపయోగపడేదిగా ఉండాలి. ఇప్పటికే

గంటల పంచాంగం

శ్రీ పరాభవ సం॥ భాద్రపద శు॥ త్రయోదశి

1966 సెప్టెంబరు 27 మంగళవారం మం॥ త్రయోదశి సా. 5—22 : శతభిషం రా. 12 23; శేషవర్జ్యం 7—18 కు. శు॥ చతుర్దశి సెప్టెంబరు 28 బుధవారం బు॥ చతుర్దశి సా. 7—51 : పూ.భా. రా. 3—22 : వర్జ్యం ఉ. 7—34 ల 9—22 కు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియము తనమనంబునకగు దా
నొరుంకిన నవి పేయకునికి
పరాయణము పరమ ధర్మపథములకెల్లన్
(మహాభారతము)

శ్రీ పరాభవసం॥ భాద్రపద శు॥ త్రయోదశి
మంగళవారం

ఏ. ఐ. సి. సి

ఎన్నికలలో అఖిల భారత కాంగ్రెస్‌సంఘం సమావేశం ముగిసింది. కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళిక ఆమోదించబడింది. చిల్లరసవరణలు కొన్ని అమోదించబడినాయి. అంతకు ముందు కాంగ్రెస్ కార్యవర్గమే అందులో ఒక వివరణంచేసింది. అది దురాక్రమణదారులు ఆక్రమించుకొని వున్న భారతదేశం ప్రాంతాలకు సంబంధించిన విషయం. ఆ ప్రాంతాలను భారత దేశం పునరాక్రమించుకుంటుందన్న హామీ ఈ ఎన్నికలప్రణాళికలో నేగాక, ఈ ముసాయిదాపై చర్చను ప్రారంభించిన శ్రీ నందా ప్రసంగంలో కూడావుంది. ఇంతకన్నా ఈ ప్రణాళికలో చెప్పుకోదగిన మార్పు ఏమీలేదు.

అయితే ఇప్పుడు ఈ ప్రణాళికను ఏ.ఐ.సి.సి. ఆమోదించిందని సంతోషించి లాభంలేదు. ఎందుచేతనంటే, దీనిపై చర్చలో మెచ్చుకోళ్లకన్నా, విమర్శలు అధికంగా వినిపించాయి. కొందరు కాంగ్రెస్ అగ్రనాయకత్వాన్ని, అధిష్ఠానవర్గాన్ని తీవ్రంగావిమర్శించడం జరిగింది. కాంగ్రెస్‌నాయకులలో మాటలకు చేతలకు సంబంధంలేకుండా పోయినపద్ధతి పరామర్శించబడింది. కాంగ్రెస్ అగ్రనాయకత్వంపై ఇంతతీవ్రమైన విమర్శ ఇదివరకు ఎప్పుడూ జరిగివుండలేదు. ఈ విషయాన్ని కాంగ్రెస్‌నాయకులు మనస్సుకు పట్టించుకోనిపక్షంలో వారు కాంగ్రెస్ భవిష్యత్తు చేగాక, దేశం భవిష్యత్తునుగూడా గమనించడంలేదన్నఅర్థాన్ని చెప్పకొనక తప్పని పరిస్థితి ఏర్పడుతుంది.

అదేవిధంగా ఇప్పుడు యీ ఎన్నికలం చర్చలలో ఎన్నికల ప్రణాళికపై చర్చలలో వచ్చిన ఇతరమైన విమర్శలను గూడా ఇచ్చట గమనించవలసి వుంది. ఈ ప్రణాళికలో పరస్పర వైరుధ్యము, ప్రాధాన్యతల నిర్ణయంలో లోట్లు వున్నాయని కొంతమంది సభ్యులు సూచించారు. ఈ లోపం మన దేశంలో ఒక్క కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికలోనేగాక, పంచవర్ష ప్రణాళికలలో కూడా గోచరిస్తున్నది. అయితే ఇది ఇట్లా జరుగుతున్నదని అంగీకరించినా, నర్దుబాటు చేసుకొనడం విషయంలో ప్రాలుమాలిక అధికంగా గోచరిస్తున్నది. ఇందుకు ఒక్కటే కారణం కన్పిస్తుంది. దేశంలో ముఖ్యంగాజరగవలసినపని ఒక్కటి అయితే, విధాననిర్ణేతల ఇష్టము, మనస్సు ఇందుకు విరుద్ధంగా వుంటున్నది. మన దేశంలో ప్రణాళికలలోను, అందుకు సంబంధించిన ఆలోచనలలోను విద్యమానం అవుతున్న విప్రతిపత్తి, అన్యవస్థ ఇదే. ఈ కారణంచేత యీ అభివృద్ధికి ఒక మార్గము, ఒక పద్ధతి అంటూ ఇంతవరకు ఏర్పడలేదు. ఇదేరకమైన మన సత్వం కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికలోకూడా ద్యోతకం అవుతున్నది. ఎర్నాకులంలో జరిగిన విమర్శల అర్థం ఇదే. ఈవిషయాన్ని ఇప్పుడు స్పష్టంగా గ్రహించనిపక్షంలో అది ఆత్మవంచనంగానేగాక, పరవంచనంగా కూడా పరిణమిస్తుంది.

ఇచ్చట ఉదాహరణకు బ్యాంకులను జాతీయం చేయాలన్నవాదాన్ని, ఆవాదంపట్ల కాంగ్రెస్‌వారిలో కొందరు ప్రదర్శిస్తూన్న ఔత్సుక్యాన్ని, అనురక్తిని పరిశీలనచేసి చూడవచ్చు. ఇప్పుడు ప్రభుత్వరంగంలో కొన్ని పెద్ద పరిశ్రమలు, ఇతర సంస్థలు వున్నాయి. అవిసరిగ్గా, నడివవలసిన తీరులో నడివడం లేదని అంతా అంగీకరిస్తూనే వున్నారు. అటువంటి పరిస్థితిలో వాటి వ్యవహారాలు చక్కదిద్దుకోకుండ, ఈ బ్యాంకులను కూడా నెత్తిమీదపెటుకుంటే, లాభం ఏమిటి? అసలు ఇది సవ్యమైన యోచనా? ప్రధాన మంత్రి తమ ప్రసంగంలో ఈ విషయాన్ని బహిరంతరంలో కుండ బద్దలు కొట్టినట్లు చెప్పివేయడం నంతోషించవలసిన విషయం. ఆ ప్రాంతాలను భారత దేశం పునరాక్రమించుకుంటుందన్న హామీ ఈ ఎన్నికలప్రణాళికలో నేగాక, ఈ ముసాయిదాపై చర్చను ప్రారంభించిన శ్రీ నందా ప్రసంగంలోకూడావుంది. ఇంతకన్నా ఈ ప్రణాళికలో చెప్పుకోదగిన మార్పు ఏమీలేదు.

అయితే ఇప్పుడు ఈ ప్రణాళికను ఏ.ఐ.సి.సి. ఆమోదించిందని సంతోషించి లాభంలేదు. ఎందుచేతనంటే, దీనిపై చర్చలో మెచ్చుకోళ్లకన్నా, విమర్శలు అధికంగా వినిపించాయి. కొందరు కాంగ్రెస్ అగ్రనాయకత్వాన్ని, అధిష్ఠానవర్గాన్ని తీవ్రంగావిమర్శించడం జరిగింది. కాంగ్రెస్‌నాయకులలో మాటలకు చేతలకు సంబంధంలేకుండా పోయినపద్ధతి పరామర్శించబడింది. కాంగ్రెస్ అగ్రనాయకత్వంపై ఇంతతీవ్రమైన విమర్శ ఇదివరకు ఎప్పుడూ జరిగివుండలేదు. ఈ విషయాన్ని కాంగ్రెస్‌నాయకులు మనస్సుకు పట్టించుకోనిపక్షంలో వారు కాంగ్రెస్ భవిష్యత్తు చేగాక, దేశం భవిష్యత్తునుగూడా గమనించడంలేదన్నఅర్థాన్ని చెప్పకొనక తప్పని పరిస్థితి ఏర్పడుతుంది.

అదేవిధంగా ఇప్పుడు యీ ఎన్నికలం చర్చలలో ఎన్నికల ప్రణాళికపై చర్చలలో వచ్చిన ఇతరమైన విమర్శలను గూడా ఇచ్చట గమనించవలసి వుంది. ఈ ప్రణాళికలో పరస్పర వైరుధ్యము, ప్రాధాన్యతల నిర్ణయంలో లోట్లు వున్నాయని కొంతమంది సభ్యులు సూచించారు. ఈ లోపం మన దేశంలో ఒక్క కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికలోనేగాక, పంచవర్ష ప్రణాళికలలో కూడా గోచరిస్తున్నది. అయితే ఇది ఇట్లా జరుగుతున్నదని అంగీకరించినా, నర్దుబాటు చేసుకొనడం విషయంలో ప్రాలుమాలిక అధికంగా గోచరిస్తున్నది. ఇందుకు ఒక్కటే కారణం కన్పిస్తుంది. దేశంలో ముఖ్యంగాజరగవలసినపని ఒక్కటి

బెంగాల్‌లో బంద్ రోజుల్లో గవర్నర్ "షాపింగ్"

వామపక్షాల ఆరోపణ : పి. సి. సేన్ ఖండన

కలకత్తా, సెప్టెంబరు 26 : పశ్చిమ బెంగాల్ గవర్నర్ శ్రీమతి పద్మజానాయుడు బెంగాల్‌బంద్‌రోజులో దుకాణాలకువెళ్లి వస్తు క్రయం చెయ్య యత్నించడం రాజ్యాంగాన్ని లజ్జభంగం చెయ్యడమని వామపక్షాలు చేసిన ఆరోపణలు అసంగతమైనవని ముఖ్య మంత్రి శ్రీ పి. సి. సేన్ నిన్న ఖండించారు.

ఒక సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలు, ప్రభుత్వము వ్యతిరేకించిన అనవసరంగా జరిగిన 'బంద్' సమయంలో వస్తు క్రయమానికి గవర్నర్ వెళ్ళడం పూర్తిగారాజ్యాంగ సమ్మతమని వక్కి చెప్పారు.

జాతీయ మశూచి నిర్మూలన సప్తాహం

డా॥ నయ్యర్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 26: భారత దేశంలో మశూచిని నిశ్శేషంగా నిరూపించటానికి తీవ్రంగా కృషి చేయవలసి ఉన్నదని కేంద్రఆరోగ్యమంత్రి డా. సుశీలానయ్యర్ మశూచినిరూపణల వార్షికోత్సవాల ప్రారంభోత్సవాల సందర్భంగా నిన్న యిక్కడ ఆలిండియా రేడియో ఢిల్లీ కేంద్రంనుంచి ప్రసంగిస్తూ నొక్కివక్కాణించారు. ఈ ఉద్యమాన్ని జయప్రదంచేయటంలో ప్రభుత్వంలో సూచించిన పనిసేవిగా ప్రజలకు ఆమె విజ్ఞప్తి చేశారు.

ముస్లిం దేశాల అధినాయక సభ

ఫైజల్ ప్రతిపాదనకు మద్దతు మృగ్యం

ట్యునిస్, సెప్టెంబరు 26: ముస్లిమ్ దేశాల అధినాయక సమావేశం ఏర్పాటు చేయాలనే ఉద్దేశ్యంతో సౌదీ అరేబియా రాజు ఫైజల్ యిటీవల పశ్చిమ ఆసియాలో ప్రారంభించిన పర్యటన నుంచి నిన్న తిరిగి వచ్చారు.

దీనికి సంబంధించిన దేశాలు, ఫైజల్ ప్రతిపాదనకు నిరాక్షేపణీయమైన మద్దతు లభించ లేదని రాజకీయ పరిశీలకులు సూచించగా ఫైజల్ మాత్రం తన ప్రతిపాదనను అందరూ హర్షించినట్లు చెప్పుకున్నారు.

కలకత్తా రేవు కార్మికుల మధ్య ఘర్షణ

10 మందికి గాయాలు

కలకత్తా, సెప్టెంబరు 26: కలకత్తా రేవులో రెండు పోటీ కార్మిక సంఘాల మధ్య చెలరేగిన ఘర్షణలో 10 మందికి తక్కువ కాకుండా గాయపడి ఉంటారని పోలీసు వర్గాల వారు తెలియ జేశారు. తాము కొరుతున్న కోర్కెలను పురస్కరించుకొని యీ కార్మికులు రాత్రి నుంచి సమ్మె చేస్తున్నారు.

పోలీసులు కల్పించుకొని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.

రాళ్లు విసిరాడనే ఆరోపణపై ఒక వ్యక్తిని అరెస్టు చేశారు.

చేనేత పరిశ్రమ దైన్యస్థితి

[చేనేత పరిశ్రమ పరిస్థితి, పరిశ్రమ ఎదుర్కొంటున్న యిబ్బందులు, చేనేత కార్మికుల స్థితిగతులు మొదలగు విషయాలను గుంటూరు జిల్లాలో మంగళగిరి, తెనాలి, బిడుబోలు, చీరాల, జాండ్రపేట మొదలైన కొన్ని చేనేత సహకార ఉత్పత్తి విక్రయ సంఘాలు, మాస్టరు వీవర్ల విక్రయశాలలు నమూనా పరిశీలనచేసిన ఆంధ్రపత్రికి ప్రత్యేక ప్రతినిధి సమీక్ష యిక్కడ ప్రకటిస్తున్నాం.

ఆంధ్రదేశంలోకల్లా ఎక్కువ చేతిమగ్గాలు ఉన్న జిల్లా గుంటూరు. అందువల్ల ఆ జిల్లాలో పరిస్థితులు గమనిస్తే ఆంధ్రప్రదేశ్ లో మిగతా జిల్లాల పరిస్థితులు కూడా దాదాపు అలాగే ఉంటాయని భావించవచ్చు. —సంపాదకులు]

గుంటూరుజిల్లాలో ప్రతి చేనేత సహకార ఉత్పత్తి విక్రయ సంఘాల విక్రయశాలలోను, మాస్టరు వీవర్సు నిర్వహిస్తున్న విక్రయశాలలోను సరుకు విపరీతంగా నిలబడిపోయింది. దాని ఫలితం దనేక విక్రయశాలలు తమ స్వంత బాధ్యతమీద రాలు తగ్గించి అమ్ముకుంటున్నారు. రాష్ట్రసంఘమే గత వేలో దనేక విక్రయశాలలనుండి సరుకు విక్రయం చేయాల్సివచ్చింది. నివాసగృహాలు కూడ నిలబడిపోయిన సరుకుతో నిండిపోయాయి.

ఇప్పటికి గతమాసంనుండి దనేకచోట్ల చేనేత కార్మికులకు ప్రతిరోజు పని యివ్వలేకపోతున్నారు. ఉత్పత్తిదారులైన సహకార సంఘాలు, మాస్టరువీవర్సు చేనేత కార్మికులు వేసిన గుడ్డను సక్రమంగా మజూరీలు కూడా యివ్వలేక బకాయిలు పెడుతున్నారు. కొన్నిచోట్ల పరపతిపిట్టు ఇస్తున్నారు. బజారులో ఎవరైనా బుద్ధిమంతులైన ఆహార పదార్థాలు అమ్మే వర్తకులు ఈ పరిపతిపిట్టు పోటీంచి సరుకుయిస్తే సరేసరి, లేకపోతే యింటిల్టిపిది పస్తువడుకోవాల్సిందే. ప్రస్తుతం ఆ పరిస్థితిగూడా దాటిపోయి అనేకచోట్ల ఉత్పత్తి ఆపేశారు. సంఘటి చేనేత కార్మికులకు పనిలేదు. పనిలేనప్పుడు ఆ పరిపతి చీట్లు సౌకర్యం కూడాపోయింది. ఈ వెలాఖరువరకూ పరిస్థితి యిలాగే ఉంటే ఉత్పత్తి, కేంద్రాలు మూసివేస్తామంటున్నారు. చేనేత పరిశ్రమ పరిస్థితులు యీ క్లిష్టత ఎలకు రావటానికి కారణాలు ధనేకం కనిపిస్తున్నాయి. అందులో ముఖ్యంగా పేర్కొన వలసినవి (1) ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోవటం, (2) ఉత్పత్తి ఖరీదు పెరిగిపోవటం (3) ప్రభుత్వం మిల్లులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించటం, చేనేత పరిశ్రమని చిన్నచూపు చూడటం.

రూపాయి విలువ వారంరోజులు నిలువ లగ్గిపోవటంలో యీ అభ్యంతరులు ఉత్పత్తిపై పరిస్థితి మరీ క్లిష్టమైపోయింది.

ఆహార పదార్థాల ధరలు విపరీతంగా పెరిగిపోవటంలో తిండికోసరమే సంపాదనలు తత్కరిస్తుంటే బట్ట కొనటానికి చేతిలో డబ్బులేక మధ్యతరగతి, పేద ప్రజలు బాధపడుతున్నారు. చేనేతవస్త్రాలు ఎక్కువగా ఖరీదు చేసేదీ మధ్యతరగతి, పేద ప్రజానీకమే. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలప్రజలు.

రూపాయి మారకం విలువ పడిపోవటంతో విదేశాలనుండి దిగుమతి కావాల్సిన ప్రత్తి, రంగులు మొదలైనవి ఖరీదైపోయాయి. వాటితోపాటు దేశవాళి ప్రత్తి, రంగులు ధరలుకూడా పెరిగిపోవటం, దానితో చేనేత వస్త్రాల ఉత్పత్తి ఖరీదు శక్తి తగ్గిపోయిన మధ్యతరగతి పేద ప్రజానీకం దనలు కొనటమే మానివేశారు.

దీనికితోడు చేనేత పరిశ్రమకు రక్షణ కల్పించాలని సంకల్పించిన కేంద్ర ప్రభుత్వ పథకాలు దమలులో ఉపకారం చేయకపోగా. అపకారం ఎక్కువగా చేశాయి. మిల్లుగుడ్డకు ఎక్సైజ్‌సుంకం విధిస్తే చేనేతకు రక్షణ కల్గుతుంది. దని సంకల్పించింది భారత ప్రభుత్వం. సంకల్పం బాగానేఉంది. కాని ఆచరణలో చేనేత పరిశ్రమ వాడుకునే మిల్లు నూలుకు ఎక్సైజ్ సుంకం వెల్లించాల్సింది. మిల్లులు వాడుకునే నూలుకు ప్రత్యేక ఎక్సైజ్‌సుంకంలేదు. పైపెచ్చు మిల్లు గుడ్డకు మినహా యించిన అమ్మకంపన్ను చేనేతకు వాడుకునే నూలుకు చెల్లించాల్సి వచ్చింది. అంతర్రాష్ట్ర అమ్మకంపన్ను అర్బ్రయికూడా చెల్లించాల్సివచ్చింది. మిల్లులు తయారుచేసే తుంపుగుడ్డకు (ముక్కలు—కట్‌పీసెస్) ఎక్సైజ్ సుంకంకాని, అమ్మకం పన్నుగాని లేకపోవటంతో ఇటీవల మిల్లులు ఈ తుంపులను విపరీతంగా విడుదలచేస్తున్నాయి. అంతేకాదు చేనేత గుడ్డలను అవసరమైన నెంబర్ల నూలుకు విపరీత ఎక్సైజ్ సుంకం చెల్లించాల్సివస్తోంది. ఈ నెంబర్ల నూలుకంతా ఒకే సుంకం వివిధ నెంబర్లకు వేరు వేరుగా ఉంది. క్రమేపీ ఈ సుంకం పెరుగుతూవచ్చింది. 51, 51 నెంబరుకు మించిన నెంబర్లకు 1965—66 లో రు. 2.50 పైసలు ఎక్సైజ్‌సుంకం ఉంటే 1966—67 లో రు. 4.50 కాబోతోంది. 40, 50 మధ్య నెంబర్లకు 1.25 పైస్తా రు. 3.25 కాబోతోంది. దంటే 160 శాతం పెరుగుదల. 34, 39 మధ్య నెంబర్లకు రు. 0.50 పై. ఉంటే ఇప్పుడు 2.00 కాబోతోంది. అంటే 300 శాతం పెరుగుదల. 29, 33 మధ్య నెంబర్లకు రు. 0.25 ఉంటే ఇప్పుడు రు. 1.25 కాబోతోంది.' దంటే 400 శాతం పెరుగుదల. ఈవిధంగా ఈ సుంకాలు పెరగడంవల్ల అమ్మకంపన్ను, అంతర్రాష్ట్ర అమ్మకం పన్ను చెల్లించవలసినందువల్ల మిల్లులవద్దనుండి తెచ్చుకున్న నూలును చేనేతకు దవసరమయినట్లుగా చుట్టుకొని చిలవలు చేసుకొనటానికి, మిల్లు నూలు రవాణా చేసుకోనటానికి భరించాలసిన అదనపు ఖర్చువల్ల, ఏ విధమైన పన్నులు లేని మిల్లుల తుంపుముక్కల గుడ్డలధాటికి చేనేత వస్త్రం ఖరీదు పోటీకో నిలవలేకపోతోంది. చేనేత కార్మికులకు పనిలేదు. పనిలేనప్పుడు ఆ పరిపతి చీట్ల సౌకర్యం కూడాపోయింది. ఈ వెలాఖరువరకూ పరిస్థితి యిలాగే ఉంటే ఉత్పత్తి, కేంద్రాలు మూసివేస్తామంటున్నారు. చేనేత పరిశ్రమ పరిస్థితులు యీ క్లిష్టతలకు రావటానికి కారణాలు ధనేకం కనిపిస్తున్నాయి. అందులో ముఖ్యంగా పేర్కొనవలసినవి (1) ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోవటం, (2) ఉత్పత్తి ఖరీదు పెరిగిపోవటం (3) ప్రభుత్వం మిల్లులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించటం, చేనేత పరిశ్రమని చిన్నచూపు చూడటం.

రూపాయి విలువ వారంరోజు నిలువ లగ్గిపోవటంలో యీ అభ్యంతరులు ఉత్పత్తిపై పరిస్థితి మరీ క్లిష్టమైపోయింది.

ఆహార పదార్థాల ధరలు విపరీతంగా పెరిగిపోవటంలో తిండికోసరమే సంపాదనలు తత్కరిస్తుంటే బట్ట కొనటానికి చేతిలో డబ్బులేక మధ్యతరగతి, పేద ప్రజలు బాధపడుతున్నారు. చేనేతవస్త్రాలు ఎక్కువగా ఖరీదు చేసేదీ మధ్యతరగతి, పేద ప్రజానీకమే. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలప్రజలు.

రూపాయి మారకం విలువ పడిపోవటంతో విదేశాలనుండి దిగుమతి కావాల్సిన ప్రత్తి, రంగులు మొదలైనవి ఖరీదైపోయాయి. వాటితోపాటు దేశవాళి ప్రత్తి, రంగుల ధరలుకూడా పెరిగిపోవటం, దానితో చేనేత వస్త్రాల ఉత్పత్తి ఖరీదు శక్తి తగ్గిపోయిన మధ్యతరగతి పేద ప్రజానీకం దనలు కొనటమే మానివేశారు.

దీనికితోడు చేనేత పరిశ్రమకు రక్షణ కల్పించాలని సంకల్పించిన కేంద్ర ప్రభుత్వ పథకాలు దమలులో ఉపకారం చేయకపోగా. అపకారం ఎక్కువగా చేశాయి. మిల్లుగుడ్డకు ఎక్సైజ్‌సుంకం విధిస్తే చేనేతకు రక్షణ కల్గుతుంది. దని సంకల్పించింది భారత ప్రభుత్వం. సంకల్పం బాగానేఉంది. కాని ఆచరణలో చేనేత పరిశ్రమ వాడుకునే మిల్లు నూలుకు ఎక్సైజ్‌

బడుగు దేశాల అభివృద్ధికి విదేశీ ద్రవ్య సదుపాయం ప్రదానం

ఎగుమతుల ద్వారా ఆర్జన పెంచుకోవాలని ప్రపంచ బ్యాంకు హితవు: వార్షిక నివేదిక విడుదల

న్యూఢిల్లీ, సెప్టెంబరు 25:

వర్ధమాన దేశాలయొక్క ఆర్థికసంబంధమైన అభివృద్ధి అంతా, ఆ దేశాలు అనుసరించే విధానాలయొక్క సామర్థ్యంమీద, ఆ విధానాలు సరిఅయినవి అయివుండటంమీద ఆధారపడి ఉన్నమాట నిజమే అయినా మరికొంత విదేశీద్రవ్యం అవసరాలుతీరటం అన్నది ముఖ్యమైనది, యిది ఎగుమతులను అధికంచేసుకొని ఎక్కువ విదేశీద్రవ్యాన్ని ఆర్జించటంమీద ఆధారపడి ఉన్నదని ప్రపంచబ్యాంకువారు తమ వార్షికనివేదికలో స్పష్టంగా పేర్కొన్నారు.

పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న ఒకే స్థితిలో ఉంటూ వచ్చిన పదయీయాన్ని దేశాలయొక్క ఆర్థిక వ్యవస్థ విశదంగా విస్తరిస్తూ ఉంటులవ కనుక బడుగుదేశాల మండి ఎగుమతులకు మంచి గిరాకీఉంటుందనీ, యీ పరిస్థితిలవల వర్ధమాన దేశాలు ఎంత ఎక్కువ లాభాన్ని పొందితే అంత మరికొదనీ కూడా ప్రపంచబ్యాంకువారు పేర్కొన్నారు.

అయితే అభివృద్ధి చెందివున్న దేశాల మార్కెట్లను ఎక్కువ అందే, మార్గం మెరుగుగా ఉంటటం ఒక్కటే ఒక సరుకుల ధరలు, సరంగాను, పోటికి నిలబడేవిగాను ఉండాలని వారు సూచించారు. ఈ పరతు అనగా - అనుసరించినట్లయితే బడుగు దేశాల పరిస్థితి బాగావడి, యితర దేశాలనుంచి అవ పదాలను తగినట్లు సహాయం లభించే పక్షాన కూడా ఏర్పడుతుందని బ్యాంకువారన్నారు.

ప్రపంచబ్యాంకువారు తమ యీ నివేదికలో భారతదేశాన్ని గురించి ఎక్కువంత ప్రస్తావన తేశారు. 1965 సెప్టెంబరులో జరిగిన భారతపాకిస్తాన్ సంఘర్షణ అనంతరం మంచి విదేశాలనుంచి అధికారస్థాయిసహాయం మరలుతుకు రావటం తగ్గిందనీ, యీవేయుద్ధం ఎల్ల యీ రెండు దేశాల ద్రవ్యాధారాలబాగా కుదేలంత కావటమే కాక ఋణ ధాత్రదేశాలలో "ఈ దేశాలకు సహాయం చేయటం ఎందుకు?" అని ఒక రకమైన భావాన్ని గూడా పుష్టిలభించిందని బ్యాంకువారు పేర్కొన్నారు.

జరిగిన 20 ఏళ్లలోను ప్రపంచంలో పారిశ్రామిక రేశాలు—అనగా పశ్చిమయూరోపా దేశాలు, అమెరికా, జపాన్ బ్రహ్మాండమైన అభివృద్ధి సాధించాయనీ బ్యాంకువారుపేర్కొన్నారు. బడుగు దేశాలలో గూడా అభివృద్ధి చెప్పుకోదగినదిగానే ఉన్నదనీ, యీ 20 సంవత్సరాలకాలంలోను యీ దేశాలలో ఉత్పత్తి ఆదాయము—గూడా రెట్టింపు అయినా యనీ యీ నివేదికలో తెలియజేయబడింది.

అయితే, ప్రపంచంలో కొన్ని మరీ బీద దేశాలు ఉన్నాయి. ఆ దేశాలలో గూడా అభివృద్ధి చెప్పుకోదగినదిగానే ఉంది. తమ కాళ్లమీద తాము నిలబడే స్థితికి యీ దేశాలు వెడుతూదిగా చేరుకుంటున్నాయి. మరికొన్ని దేశాలు చెప్పుకోదగిన అభివృద్ధి సాధించి ఉన్నాయి" అని బ్యాంకువారన్నారు.

అయితే యీ అభివృద్ధి, రెండవ ప్రపంచ యుద్ధం అనంతరం నడచిన దశాబ్దం ప్రథమ భాగంలోకన్న రెండవ భాగంలో మితభగంచిందనీ, ముఖ్యంగా వర్ధమానదేశాలు యీరెండవ అర్థంలో అతి కష్టమైన సమస్యలను ఎదుర్కొనవలసి వచ్చినదనీ వివరించారు. 1965 లోను, 1966 తొల విదినాళ్లను బడుగు దేశాలలో ఉత్పత్తి—ఆదాయము పెరుగుతూ ఉన్న ఆ క్రితం రెండు సంవత్సరాలలో కంటె అభివృద్ధి రేటు కొంత మందగించిందని బ్యాంకువారు పేర్కొన్నారు.

ఈ దేశాలకు యితర దేశాలనుంచి అందుతూవున్న పెరుగుతూవస్తున్న మాట నిజమే అయినా, అప్పులు తీర్చటానికి శేషం దిగుమతులకొనవలేవి పీరు చేయుటకు వస్తున్న వ్యయం గూడా అధికంగావేడంటోన్నదనీ, ఎగుమతులు చెప్పుకోదగినట్లుగా ఉండటల లేదనీ, జనాభా పెరుగుదల గూడా యీ దేశాలకు పెద్ద సమస్య అయిపోయిందనీబ్యాంకువారన్నారు.

ప్రపంచం ఎదుర్కొంటున్న పెద్ద సమస్యగూర్చి ప్రస్తావిస్తూ వ్యవసాయం దెబ్బతినటము ఆహార ధాన్యాల ఉత్పత్తి 'అరగటము, యీమధ్యలో ముఖ్యమైనదని బ్యాంకు వారన్నారు.

బడుగు దేశాల వ్యవహారం ప్రస్తావించి యీ దేశాలకు, జరిగిన ఆలస్యం సంవత్సరాలలోను యితర దేశాలనుంచి ఎగుమతులు పోటుగా లేకుండా ఒకేస్థాయిలో నిలిచివుండటం లేదనీ, యితర దేశాలకు మరుకులను ఎగుమతి చేసేఅర్హతను పెంచుకోగల పరిస్థితిలోలేర్పడగల ఉన్నదు ఎల్లను, యీ దేశాలు దీర్ఘకాలిక అభివృద్ధి విధానాలను ఏర్పాటు చేసుకోవాలనే ప్రతిబంధకం ఏర్పడు తున్నదని బ్యాంకు వారు పేర్కొన్నారు. అద్భుతమైన భవిష్యత్తులో యీ విదేశ సహాయం అనేకంగా అభివృద్ధిలోకి అత పెట్టుకొని వ్యవహరించుకుంటూ బడుగు దేశాలకు తగినది అని బ్యాంకువారన్నారు.

అభివృద్ధి చెందిఉన్న దేశాలతోపోల్చితే జాతీయాదాయం 1965 లో 22 శాతం పెరిగినప్పటికీ, వారు బడుగుదేశాలకు చేసిన సహాయంమాత్రం పడిపోతూవచ్చిందని బ్యాంకు వారు తీవ్రాభరణంగా నిరూపించారు.

1961 లో బడుగుదేశాలకు, అభివృద్ధి చెందిన దేశాలు, తమ మొత్తం జాతీయాదాయంలో 0.65 శతకంగా సహాయం అందించేవి. 1965 లో యీ సహాయం 0.5 శాతం మించలేదు. ఇదేవిధంగా యితర దేశాలు, బడుగుదేశాలకు అధికాదాయాలలో తమ్మన్న సహాయము, అలవర్తాలీయు ద్రవ్య వ్యవస్థలు చేస్తున్న సహాయము గూడా స్థిరమైనదిగాకుండా అయిదు సంవత్సరాలుగా అభివృద్ధి ఆసియాయొక్క అధ్యక్షులు, అంతర్జాతీయ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారాను సహాయాన్ని అరికలగా సమకూర్చే పథకాలు ఏర్పడ గలవని తాము ఆశిస్తున్నట్లు ప్రపంచబ్యాంకువారు తమ యీనివేదికలో పేర్కొనటం జరిగింది.

అయితే యీ సహాయం, ఆ యా బడుగు దేశాల ప్రభుత్వాలు, అంతర్జాతీయ

వచ్చే ఎన్నికల్లో వోటర్లసంఖ్య 25 కోట్లు

శ్రీ సుందరం వివరణ

జైపూర్, సెప్టెంబరు 25: వచ్చే సాధారణ ఎన్నికలు దేశమంతటా వచ్చే ఫిబ్రవరి 20—26 తేదీల మధ్య జరిపించాలని ఏర్పాటు చేయబడినవని, జమ్మూ—కాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్‌లో మాత్రం ఎన్నికలు జరుపడానికి వీలు గా ఎన్నికల సంఘానికి, ఆ కార్యక్రమం వాయిదా వేయవచ్చునని, ఎన్నికల ప్రధాన అధికారి శ్రీ కె. వి. కె. సుందరం విన్నవించారు. వోటర్ల సంఖ్య 25 కోట్లని అన్నారు.

వచ్చే ఎన్నికల మొత్తం ఖర్చు సుమారు ఏడెనిమిది కోట్ల రూపాయలవుతుందని ఆయన అన్నారు.

మొత్తం వోటర్ల సంఖ్య 25 కోట్ల మంది వుండగలరని, గడచిన ఎన్నికలలో వోటర్లు 22 కోట్ల 70 లక్షలమంది అని ఆయన తెలిపారు.

ఆలిండియా రేడియోలో ఆయా పార్టీలు ప్రసారంచేయడం విషయమై ఒడంబడిక కుదర్చడానికి తమ ప్రభుత్వం గుర్తించిన రాజకీయపక్షాలన్నిటిని సమావేశపరచడానికి మరొక ప్రయత్నం చేస్తున్నానని శ్రీ సుందరం అన్నారు.

మంత్రులు అధికార యంత్రాంగాన్ని దుర్వినియోగపరచుకొన్నారనే ఫిర్యాదులున్నాయి గనుక వారు ఎన్నికలకు మూడునెలల ముందు తమ పదవులకు రాజీనామా యిస్తారా? అని ప్రశ్నించగా, అది ఆచరణసాధ్యమని తాను అనుకోనని ఆయన అన్నారు.

కేరళ, పంజాబీసుబా, హరియానా, ఒరిస్సా, ఢిల్లీ రాష్ట్రాలలో పోలింగ్ ఒకరోజులో ముగిసిపోతుందని జస్థాన్‌లో రెండురోజులు జరుగుతుందని ఆయన అన్నారు.

పంజాబీ సుబా హరియానా రాష్ట్రాల నియోజకవర్గాల విభజనం కోసం నేడు తన సమావేశం జరుపుతానని అన్నారు.

కేరళ 'విద్రోహ కాంగ్రెస్'ను గడచిన ఎన్నికలలో ఘటాల ప్రాతిపదికగా గుర్తించడం జరిగిందని అన్నారు.

శ్రీ సుందరం రాజస్థాన్‌లో ఎన్నికల ఏర్పాటును గురించి స్థానిక అధికారులతో చర్చించారు.

వియత్నాం ప్రజలకు ఇతోధిక సహాయం

సోవియట్, యుగోస్లావియా నాయకుల సంయుక్త ప్రకటన: రష్యాపై చైనా ఆరోపణ

బెల్‌గ్రేడ్, సెప్టెంబర్ 25: వియత్నాం ప్రజలకు అవసరమైన యితోధిక సహాయం తమ దేశాలు చేస్తాయని సోవియట్ కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ లియోనిడ్ బ్రెజ్నేవ్, యుగోస్లావియా అధ్యక్షులు శ్రీ టిటో నిన్న పత్రికాప్రతినిధులతో అన్నారు. వోటర్ల సంఖ్య 25 కోట్లని అన్నారు.

వియత్నాంలో అమెరికా దురాక్రమణను వీ రిరువురు గట్టిగా ఖండించారు.

యుగోస్లావియాలో శ్రీ బ్రెజ్నేవ్ పర్యటన ముగింపు సందర్భంగా జారీ చేసిన సంయుక్త ప్రకటనలో యింకా క్రింది విధంగా పేర్కొన్నారు. "వియత్నాం ప్రజలు వీరోచితంగా న్యాయమైన పోరాటం సాగిస్తున్నారు. పోరాటంలో వారికి అవసరమైన యితోధిక సహాయము నందివ్వగలము. ప్రపంచ శాంతికి, సామ్యవాదతత్వాల పటిష్ఠతకు జరిగే కృషిని బలపరుస్తాము. సామ్రాజ్యవాదమును, వలసతత్వమును ఎదుర్కొనే ప్రజలకు మనగ సహాయాన్ని అందజేస్తాము. వారిని బలపరుస్తాము."

సమిష్టి ప్రకటనలో చైనా పరిస్థితి పేర్కొనబడలేదు.

ఐక్యరాజ్యసమితిలో వియత్నాం సమస్యపై అమెరికా, రష్యాదేశాలు చేతులు కలిపి కుట్ర ఆరోపించింది.

వియత్నాం విషయంలో జోక్యం చేసుకోవడానికి ఐక్యరాజ్యసమితికి ఎలాంటి హక్కులేదని పేర్కొన్నది. వియత్నాంనుండి అమెరికాకు సైన్యాల ఉపసంహరణకు "టైం టేబుల్" ప్రతిపాదనను యీ పత్రిక త్రోసిపుచ్చింది.

ఐక్యరాజ్యసమితిలో అమెరికా ప్రతినిధి శ్రీ ఆర్థర్ గోల్డ్‌బర్గ్ చేసిన ప్రతిపాదనను ఉత్తర వియత్నాం తిరస్కరించింది.

8 ఇంజన్ల కల పెద్ద అమెరికా విమానాలు గత వారంగు రోజులలో 108 సార్లు ఉత్తర వియత్నాంపై దాడులు జరిపాయి. నిర్వృద్ధి మండలానికి దక్షిణ ప్రాంతంలో అగ్నిప్రారంభమయింది యింతవరకు అమెరికా సైనికులు, 646 మంది ఉత్తర వియత్నాం సైనికులు—వియత్కాంగ్‌లను చంపారు. దక్షిణ కొరియా సైనికులు 299 మంది వియత్కాంగ్ గెరిల్లాలను చంపారని తెలుస్తున్నది.

మరద బాధితులైన మెకాంగ్ డెల్టా ప్రజలపై అమెరికా, దక్షిణ వియత్నాంసైన్యాలు దాడులు జరుపుతున్నవని ఉత్తర వియత్నాం పత్రిక ఆరోపించింది.

సమితిచర్చ: గ్రోమికో మూడు తీర్మానాలు

జాబితాలో చేర్చడానికి సర్వసభ్య సమావేశం ఆమోదం

సమితికార్యాలయం, న్యూయార్క్, సెప్టెంబరు 25: సోవియట్ విదేశాంగమంత్రి శ్రీ ఆండ్రీ గ్రోమికో ప్రతిపాదించిన మూడు తీర్మానాలను చర్చనీయాంశాల జాబితాలో చేర్చడానికి ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధి సభ నిన్న ఆమోదించింది.

ఈ మూడు తీర్మానాలను, సర్వసభ్య సమావేశం తాలూకు రాజకీయ సంఘం పరిశీలిస్తుంది. ఈ తీర్మానాలివి: (1) విదేశాలలో సైనిక స్థావరాల రద్దు. (2) అణ్వస్త్రాల విస్తరణ నిరోధపు ఒడంబడికకు ఆమోదం కాగల చర్యలను అన్ని రాజ్యాలూ వదలుకోవాలి. (3) ఒకదేశం మరొకదేశం అంతరంగ వ్యవహారాలలో ఏ విధమైన జోక్యం చేసుకున్నా ఖండించాలి.

అణ్వస్త్రాల విస్తరణ నిరోధంపై సోవియట్ ప్రతిపాదించిన తీర్మానాన్ని తన సమర్థించడమేకాక దానిలో కలిసి ప్రతిపాదించదలచామని అమెరికా ప్రతినిధివర్గం తెలిపింది.

తర్వాత సర్వప్రతినిధి సభ 21 సమావేశ కార్యక్రమాన్ని నిన్నటి వరకు ప్రతిపాదించిన 96 సమస్యలతో సహా ఆమోదించింది.

బ్రాంచి పోస్టు మాస్టర్లకు ఆర్థికంగా ప్రోత్సాహం

'సేవింగ్స్ బ్యాంకు' పనిని నిర్వహిస్తున్నందుకు: తంతి తపాలా బోర్డు సభ్యుని సూచన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24: గ్రామీణ ప్రాంతాలలో 'సేవింగ్స్ బ్యాంకు' పనిని కూడా నిర్వహించే బ్రాంచి పోస్టుమాస్టర్లకు జీతాలతోపాటు అదనంగా కొంత డబ్బు యిచ్చి వారిని ప్రోత్సహిస్తే బ్రాంచి పోస్టాఫీసులకు మరో 50 శాతందాకా డిపాజిట్లు రాగలవని తంతితపాలా బోర్డు రాగలవని తంతితపాలా బోర్డు సభ్యుడు శ్రీ ఎన్. సి. జైన్ చెప్పారు. పి. టి. ఐ. విలేకరితో మాట్లాడుతూ ఆయన యింకా యిలా చెప్పారు: "పోస్టాఫీసు సేవింగ్స్ బ్యాంకులలో డబ్బు డిపాజిట్ చేసేందుకు, జనం సిద్ధపడుతుండగా డబ్బుతీసుకునేందుకు యింకా మంచివసతులు కూడా కల్పించాలి.

పోస్టల్ సేవింగ్స్ బ్యాంకులలో మొత్తం రు 1546 కోట్లు 25 కోట్లమంది దాచుకున్నారు. ప్రజలకు ఉపయోగపడుతున్నంత పెద్ద బ్యాంకు మరొకటిలేదు. కమర్షియల్ బ్యాంకులలో ప్రజలు 2935 కోట్లు దాచుకున్నారు.

దేశంలో 86 వేల బ్రాంచి పోస్టాఫీసులు వున్నవి. వీటిలో 53400 బ్రాంచిపోస్టాఫీసులు "సేవింగ్స్ బ్యాంకు" పనిని కూడా నిర్వహిస్తున్నాయి. వీటిలో 40 వేలు గ్రామీణ ప్రాంతాలలో వున్నవి.

గ్రామీణ ప్రాంతాలలో సేవింగ్స్‌బ్యాంకు వసతుల విస్తరణ కార్యక్రమాన్ని తంతి తపాలాశాఖ చేబట్టింది. ప్రతి సంవత్సరం 6000 బ్రాంచి పోస్టాఫీసులలో యీ వసతులను కల్పిస్తున్నారు.

పోస్టాఫీసులలో సేవింగ్స్ బ్యాంకు వసతులు ఆకర్షణీయంగా వున్నవా లేదా? అవసరమైన మార్పులు ఏమైనా చేయాలా? అన్న విషయాన్ని పరిశీలించేందుకు తంతితపాలాబోర్డు ఒక ప్రత్యేక సంఘమును నియమించింది. త్వరలో యీ సంఘం నివేదికను సమర్పిస్తుంది. ఆతరువాత తంతితపాలా శాఖ అవసరమైన చర్యలు తీసుకుంటుంది.

నవంబర్ మొదటివారంలో దేశవ్యాప్తంగా పోస్టాఫీసు సేవింగ్స్ బ్యాంకు పథకం ప్రచారోద్యమం ప్రారంభించబడుతుంది.

పోస్టాఫీసు సేవింగ్సుబ్యాంకులో లక్ష 25 వేల వరకు ఒక వ్యక్తి దాచుకోవచ్చు. ఈమొత్తంపై ఆదాయ పన్ను కట్టనవసరముండదు. పైగా 4శాతం రేటుతో వడ్డీ వస్తుంది. మిగిలే ఆదాయపు పన్నునుకూడా లెక్కలోకి తీసుకుంటే మొత్తం 6% వడ్డీ రేటు అవుతుంది. ఈవడ్డీ రేటును

ఆసియా అభివృద్ధి బ్యాంకు; వ్యవసాయము

ప్రపంచ ఆహారసంస్థ ప్రాంతీయసభ విజ్ఞప్తి

సియోన్, సెప్టెంబర్ 24: కొత్తగా స్వాతంత్ర్యాన్ని పొందిన ఆసియా ప్రాంతపు దేశాలతో వ్యవసాయం అభివృద్ధికి ఆసియా అభివృద్ధి బ్యాంకు తోడ్పాటు అవశ్యకతను గురించి ప్రపంచ ఆహారసంస్థ తాలూకు ఆసియా దూరప్రాచ్య ప్రాంతీయ మహాసభ వారు ఆ బ్యాంకుకు విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశం 10 రోజులుగా జరుగుతూ వుంది. నేటితో సమాప్తమైపోయింది. ఆసియా దూరప్రాచ్య రాజ్యాలలో వ్యవసాయ అభివృద్ధికి సంబంధించిన బహు నివేదికలను యీ సభ ఆమోదించింది. తర్వాత వీనిని ఈ సంవత్సరం చివర రోమ్‌లో జరిగే ప్రపంచ ఆహార సంస్థ సమావేశానికి సమర్పిస్తారు.

ఇప్పుడు ఇచ్చట జరిగిన యీ ప్రాంతీయ మహాసభ 15 దేశాలనుంచి 70 మందిదాకా ప్రతినిధులు హాజరైనారు. ఈ సభకు హాజరైన దేశాలలో భారతదేశం, పాకిస్తాన్, సిలోన్, బర్మా, జపాన్, కొరియా, ఫ్రాన్సు, ఫిలిప్పీన్స్, తాయ్‌లాండు, అమెరికా, దక్షిణ వియత్నాంలు ఉన్నాయి.

శానన సభ్యుల ప్రయాణపు భత్యాలు తగ్గింపు

గుజరాత్ శాసన సభలో బిల్లు ఆమోదం

అహ్మదాబాద్ సెప్టెంబరు 23: శాసన సభ్యుల ప్రయాణపు భత్యాల తగ్గింపును కోరుతూ ప్రతిపక్షాలవారు ప్రతిపాదించిన బలంతో ఆమోదించింది. రైల్వేలో ఉచిత కూపన్"లతో ప్రయాణంచేస్తున్నప్పుడు ఈ తగ్గింపును యీ బిల్లు కోరుతున్నది.

స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీ మగన్‌భాయ్ పటేల్ ఈ బిల్లును ప్రతిపాదించారు. 1960 అసెంబ్లీ సభ్యుల జీతాలు అలవెన్సులు బిల్లు ప్రకారం ప్రతి శాసన సభ్యునికి "కూపన్"లను ఉపయోగించకుండా ప్రయాణం చేస్తూవుంటే మొదటి తరగతి చార్జీలలో సగం మొత్తందాకా ఖర్చులకుగాను ఇవ్వడం వుంది. కూపన్‌లను ఉపయోగిస్తే మొదటి తరగతి చార్జి ఇవ్వాలనివుంది. శ్రీ మగన్‌భాయ్‌పటేల్ ఈ పద్ధతిని విమర్శించి ఇది అన్యాయం అన్నారు.

ఇప్పుడు కూపన్‌లు ఉపయోగించి ప్రయాణం చేస్తున్న శాసన సభ్యులకు సగంచార్జీని అర్బులక్రింద ఇస్తేచాలని స్వతంత్రపార్టీ సభ్యుని యీ బిల్లు సూచిస్తున్నది.

ముఖ్యమంత్రి శ్రీ పితేంద్రదేశాయ్ బిల్లును తాము ఆమోదిస్తున్నామన్నారు.

ఒక్క సభ్యుడుమాత్రం బిల్లును వ్యతిరేకించి వోటుకుపెట్టారు. వోటుకు పెట్టగా బిల్లు 90—1 వోట్లతో ఆమోదించబడింది

కలకత్తా రేవు కార్మికుల సమ్మె

40 ఓడల లోడింగ్ పని ఆపివేత

కలకత్తా, సెప్టెంబర్ 25: కలకత్తా ఓడరేవు రాత్రి షిఫ్ట్ కార్మికులు నిన్నరాత్రి 10 గంటలనుంచి సమ్మె ప్రారంభించి నందున లోడింగ్, అన్ లోడింగ్ పనులు ఆపివేయబడ్డాయి.

తమ యూనియన్ గుర్తింపు మొదలయిన తమ వాంఛలను అధికారులు పూరించాలని సమ్మెదారులు కోరుతున్నారు. తమ సంఘంలో 6,000 మంది కార్మికులున్నారని, సమ్మెదార్లు అంటున్నారు.

ఈ సమ్మెవల్ల దాదాపు 40 ఓడలలో లోడింగ్ అన్ లోడింగ్ పని ఆగిపోయింది.

లఘుపరిశ్రమలకు విడిగా కొన్నిరంగాల కేటాయింపు

కేంద్రప్రభుత్వం ఆలోచిస్తున్నదని మంత్రి శ్రీ సంజీవయ్య వివరణ

కొట్టాయం సెప్టెంబరు 25: కొన్ని వస్తువుల వుత్పత్తి లఘుపరిశ్రమలనే ఒకరకమైన గుత్తాధికారంగా వుండేటట్లు చేయడం మనయిమైన కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నదని అంబుపల్లి, లఘుపరిశ్రమరంగం బలిష్ఠం చాల ఉజ్జ్వలంగా వుండగలదని కేంద్ర పరిశ్రమలమంత్రి శ్రీ డి. సంజీవయ్య అన్నారు.

ఇక్కడ ఎట్టుమానూరు పారిశ్రామిక వాడలో ప్రైవేటు కుట్టుమిషన్ తయారీ కర్మాగారంలో కాలాలు కుట్టుయంత్రం శాఖకు ప్రారంభోత్సవం జరిపిన సందర్భంలో శ్రీ సంజీవయ్య పైన పేర్కొన్న విధంగా అన్నారు.

పెద్దపరిశ్రమలు మధ్యపరిశ్రమలు చిన్నపరిశ్రమలే పూనుకోవలసినవి చాల రంగాలున్నాయని ఆయన తెలిపారు. కేంద్రప్రభుత్వం కొన్ని రంగాలను లఘుపరిశ్రమలకు కేటాయించి సహాయపడుతున్నదని కేంద్ర లఘుపరిశ్రమల సంస్థ లఘుపరిశ్రమలకు సాధ్యమయిన ఎక్కువ సహాయం చేస్తున్నదని ఆయన అన్నారు.

కేంద్రప్రభుత్వం కొత్త విషయాలను ప్రోత్సహించడానికి "నేషనల్ ఇన్‌వెన్షన్ ప్రమోషన్ బోర్డు"అనే సంస్థను వెంకట్ బిందిని ఇది కొత్తగా కనిపెట్టినవస్తువులను ఆరువేలకొకవారు ఈ బోర్డు పరిశీలించి బహుమతులు ఇస్తుందని ఆయన అన్నారు.

ఈ విధంగానే దిగుమతులకు ప్రత్యామ్నాయాలు కనుగొనే సాంకేతికనిపుణులను, డ్రాఫ్ట్‌మెన్‌లను ఇంజనీర్లను టైజ్ఞానికులను దొరవించడానికి ఒక ప్రత్యేక సంస్థను వెలకొల్పనున్నదని, ఆయన అన్నారు. కనుక యువయువకులు బహుమతులకు ప్రత్యామ్నాయాలు కనుగొని దేశం స్వయం శక్తిపై ఆధారపడేట్టు చేయాలని ఆయన కోరారు.

చతుర్థ పంచవర్షప్రణాళికలో అదనంగా రెండు కోట్ల మందికి వుద్యోగకల్పనవకాశం వుంచని, ఆయన అన్నారు.

దేశంలో ప్రతిమారుమూలలో లఘుపరిశ్రమలను స్థాపించడం వల్ల పాంతీయాభిమానాదరాలను సంతృప్తిపరచడమేకాక, అన్ని పాంతాలూ సమానంగా అభివృద్ధి కాలేదనే ఫిర్యాదు కూడ వుండదని ఆయన అన్నారు.

1666 భారత పారిశ్రామికోత్పత్తి సంవత్సరం అని ప్రకటించబడిందని, ఈ సంవత్సరమే చాలా చిక్కులు ఏర్పడాలని అన్నారు. ప్రస్తుతం విదేశీ దిగుమతి చిక్కులేని లేవు గనుక, పాధాన్య క్రమంలో మొదటిన ప్రకటించిన 59 పరిశ్రమలకు తగినంత విదేశీద్రవ్యం వుందని ఆయన అన్నారు.

ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన కేంద్ర రక్షణ వుత్పత్తి శాఖామంత్రి శ్రీ ఎం. థామస్ లఘుపరిశ్రమ అభివృద్ధికి కూడా పెద్దపరిశ్రమల స్థాపన ముఖ్యమని, అందువల్లనే పెద్దపరిశ్రమలు పరిధంగా తమ రాష్ట్రాలలో స్థాపించాలని కేరళులు గోరు చేస్తున్నారని అన్నారు.

నారాయణ ముఖ్యమంత్రి బర్తరఫు

కొత్త ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం

కౌలాలంపూర్, సెప్టెంబర్ 24: సారవాక్ ముఖ్యమంత్రి శ్రీ స్టీఫెన్‌సింగ్‌కాన్‌ను గవర్నరు బర్తరఫు చేశారు. శాసనసభ అవిశ్వాస తీర్మానం చేసినా, ఆయన రాజీనామా చేయడానికి నిరాకరించినందువల్ల గవర్నరు యీ పని చేయవలసి వచ్చింది.

ఆ తర్వాత వెంటనే శ్రీ తాపీస్లిని ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయించారు. ఈయన శ్రీ స్టీఫెన్‌సింగ్‌కాన్ రాజకీయ ప్రత్యర్థి.

శ్రీ స్లి పూర్వం ఒకసారి ఇదేవిధంగా అధికారంలోనికివచ్చారు. అయితే హైకోర్టు ఉత్తర్వులవల్ల ఆయన అధికారంలోంచి తొలగవలసివచ్చింది. అప్పుడు కూడా శ్రీ స్టీఫెన్‌సింగ్‌ను గవర్నర్ బర్తరఫు చేశారు. కాని ఆయన కోర్టుకు వెళ్లారు. హైకోర్టు ఆయనకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ఆతర్వాత ఇప్పుడు శాసనసభలో అవిశ్వాసతీర్మానం చేయడము, దానిని ఆయన పాటించకపోవడం వలన బర్తరఫు చేయడము జరిగింది.

వచ్చే ఎన్నికలలో గెలిచి తాను తిరిగి అధికారాన్ని చేపట్టగలనని శ్రీ స్టీఫెన్ ఇప్పుడు అంటున్నారు.

శతాబ్దాలనాటి అమూల్య వస్త్రాల ప్రదర్శనం

హైదరాబాద్‌లో శ్రీమతి రాఘవమ్మగారిచే ప్రారంభోత్సవం

హైదరాబాద్, సెప్టెంబర్ 25: శ్రీమతి రాఘవమ్మ బ్రహ్మానందరెడ్డి ఇక్కడ పాచీన వస్త్రాల, భారత చేతిపరిశ్రమల ప్రదర్శనానికి ప్రారంభోత్సవం జరుపుతూ, ఇలాంటి ప్రదర్శనం నిరుపమానమైనదని, అపూర్వమైనదని, వైవిధ్యం కలదని, ఏ విధంగా చూచినా బ్రహ్మాండమైందని అన్నారు.

ఈ ప్రదర్శనం మొన్న కళాభవన్‌లో ప్రారంభమైంది.

ఇలాటి ప్రదర్శనం దేశం మొత్తంమీద మొట్టమొదటి. శతాబ్దాల నాటి వస్త్రాలుం ఈ ప్రదర్శనంలో పెట్టబడ్డాయి. 18వ శతాబ్ది చీరలు కూడా దీనిలోవున్నాయి. విజయనగర సామ్రాజ్యపు కాలంనాటి వస్త్రాలు కూడావున్నాయి. విజయనగర కాలంనాటివస్త్రాలను ఈ ప్రదర్శనం ఏర్పాటుచేసిన శ్రీమతులు పద్మావతీ తర్మక్‌దాస్, పమిళ గోవిందదాస్ గార్లవి. వీరిపూర్వులు విజయనగర చక్రవర్తుల వద్ద కోశాధికారులుగా వుండేవారని, ఈ ఎంతవికి "రాజా భగవన్‌దాస వంశం" అనేపేరు వచ్చిందని, ఈ వంశం కొంతకాలానికి విజయనగర సామ్రాజ్య పతనానంతరం హైదరాబాద్‌కు వచ్చి గోల్కొండలో కుతుబ్ షాహీల దర్బారులో కొలువుకు కుదిరారని తెలుస్తున్నది. ఈ ప్రదర్శనంలో పెట్టబడిన చీరలలో కొన్ని గద్వాల బంగారు జరీ అంచు కల నేత చీరలు మొదలయినవి— మూడు వందల సంవత్సరాలయినా, ఇంకా కొత్తవిగా కనిపిస్తున్నాయి. మెరుపుల్ దక్కన్ జరీ చీరలు లేసు చీరలు కూడా చాల ఆకర్షణీయంగా వున్నాయి.

వస్త్రాలతో పాటు, అమూల్యమైన వస్తువులు దంతం, కంచు, రాగి, ఇత్తడి, కలర, చందనం మొదలయినవని తమవు వస్తువులు ప్రదర్శనానికి మరింత అందం చేకూర్చాయి.

దాదాపు డజను జరీ బుటేదారీ పనిగల గోల్కొండ "పిచ్‌వాంగాలు" (తెరలు చెప్పుకోదగినవి. 18 వ శతాబ్దానికి చెందిన ఒక పిచ్‌వాంగాపై రామాయణ గాథంతా చేయబడింది.

శ్రీ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి సతీమణి శ్రీమతి రాఘవమ్మగారు ప్రదర్శన ప్రారంభిస్తూ, ఈ ప్రదర్శనం నిరుపమానమైనదని, వైవిధ్యం కలదని, ఏ విధంగా చూచినా బ్రహ్మాండమైనదేనని అన్నారు.

ఈ అమూల్యమైన పాచీన వస్తువులను అత్యంత జాగరూకతతో భద్రపరచుకుంటూ వచ్చిన ప్రదర్శన నిర్వాహకులను ఆమె ప్రశంసించి, ప్రదర్శనం విజయవంతం కావాలని కోరారు.

ముస్లిం రాజ్యాల మధ్య సయోధ్య

ఫైజల్—బూర్గ్యిబా సమిష్టి ప్రకటన

టూనిస్, సెప్టెంబర్ 24: ముస్లిం రాజ్యాలమధ్య సయోధ్య, సమైక్యతలను ప్రపంచకొంలికి భద్రతకు దోహదం లభిస్తుందని టునీషియా అధ్యక్షుడు శ్రీ బూర్గ్యిబా, సౌదీ అరేబియా రాజు శ్రీ ఫైజల్‌లు తమ సమిష్టి ప్రకటనలో పేర్కొన్నారు.

సౌదీ అరేబియారాజు టునీషియాలో వారం రోజులపాటు పర్యటించారు. ఆ అనంతరం యీ ప్రకటన వెలువడింది. కొన్నిఅరబ్ దేశాలలో పరిస్థితులపట్ల ఈ ప్రకటనలో ఆందోళన అభివ్యక్తం చేయబడింది.

కాశ్మీర్ మంత్రి కారుకు నిప్పు

విద్యార్థుల చర్య

జమ్మూ, సెప్టెంబరు 25: నిన్న ఉదయం యిద్దరు విద్యార్థులను అరెస్టు చేసినందుకు నిరసన సూచకంగా కోపోద్రిక్తులైన విద్యార్థుల గుంపు ఒకటి ప్రదర్శనలు జరుపుతూ రాష్ట్ర ఆరోగ్యమంత్రి కారుకు నిప్పుపెట్టారు.

నిన్నటి యీ ప్రదర్శనలో వెయ్యిమంది విద్యార్థులు పాల్గొన్నారు. మొన్న రెండు ముఠాల విద్యార్థులమధ్య చెలరేగిన ఘర్షణలో మంత్రి ప్రమేయం ఉన్నదని చెప్పి విద్యార్థులు నిన్న యీ అఘాయిత్యానికి పాల్పడ్డారు.

డివిజనల్ కమిషనర్ కార్యాలయం ముందు జరిగిన యీ ప్రదర్శనలో కొందరు విద్యార్థులు, పోలీసులపై రాళ్లు గిరవాటు వేసినట్లు గూడా తెలియవస్తోంది.

ఆరోగ్యమంత్రి శ్రీ త్రిలోచన్‌దత్ రాజీనామా చేయాలనీ, అరెస్టయిన యిద్దరు విద్యార్థులను విడుదల చేయాలనీ కోరుతూ పిలుపునిచ్చారు.

ఏదేశీ సహకారం ఒప్పందాల పరిశీలన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 24: గతమూడు సంవత్సరాలలోనూ వివిధ పరిశ్రమల విషయంలో ఆమోదించిన విదేశీ సహకారం ఒప్పందాలను పరిశ్రమల మంత్రిత్వశాఖ ప్రస్తుతం పునఃసమీక్ష చేస్తున్నది.

కాని సహకార ఒప్పందాల విషయంలో గత పార్లమెంటు సమావేశంలో ఎనవచ్చిన విమర్శల దృష్ట్యా పై పరిశీలన జరిపించవలసిందిగా ప్రధానమంత్రి ఆదేశించారు.

ముఖ్యంగా మద్రాస్‌లో వెంకోల్పనున్న బిస్కెట్ ఫ్యాక్టరీకి సంబంధించిన అమెరికన్ సహకారపు ఒప్పందం తీవ్ర విమర్శలకు గురిఅయింది.

గత మూడు సంవత్సరాలుగా ఆమోదించిన ఏ ఒప్పందంలో అయినా ప్రభుత్వం ఆమోదించిన విధానాలకు భిన్నంగా జరిగిందేమో చూడవలసిందని ప్రధాని ఆదేశించినట్లు తెలుస్తున్నది. గత మూడేళ్ళలో యిలాంటి ఒప్పందాలు 150 కి పైగా జరిగాయి.

ఇప్పటివరకూ జరిగిన పరిశీలననుబట్టి మొత్తంమీద ప్రభుత్వం అంగీకరించివున్న విధానానికి భంగం ఏమీ వాటిల్లలేదనీ, కొద్ది సందర్భాలలోమాత్రం మినహాయింపుకు అవకాశం ఉన్నచోట విధానాన్ని కొంత ఉదారంగా అన్వయించటంజరిగిందనీ తెలుస్తున్నది.

సహకార ఒప్పందాల విషయంలో విమర్శలకు తావులేకుండా చేయటానికీ, భవిష్యత్తులో మార్గదర్శకంగా ఉండటానికీమాత్రమే ప్రస్తుత పరిశీలన జరిపిస్తున్నారనీ, మద్రాస్ బిస్కెట్ ఫ్యాక్టరీ విషయంలో తీసుకున్న నిర్ణయాన్ని మార్చబోరనీ తెలుస్తున్నది.

ప్రస్తుత పరిశీలన దృష్ట్యా కొత్త పద్ధతులు ఏర్పాటు చేయటం జరిగే అవకాశం లేదనీ, ప్రస్తుతం ఉన్న పద్ధతులు చాలుననీ, ఒకవేళ కొత్త నిబంధనలు పద్ధతులూ రూపొందిస్తే అవే విమర్శకు గురిఅయ్యే అవకాశం ఉందనీ అధికారవర్గాలవారు అంటున్నారు.

ఎక్కువ లాభాలు ఉండే వాడకం వస్తువులు ఉత్పత్తిచేసే పరిశ్రమల విషయంలో విదేశీ సహాయాన్ని అనుమతించరాదనేది సాధారణ విధానం. మద్రాస్ బిస్కెట్ ఫ్యాక్టరీల విషయంలో విదేశీ ద్రవ్యానవసరంలేదు కాబట్టి దానిని అనుమతించటం జరిగిందనీ, ఎగుమతుల సామర్థ్యాన్ని పెంచే ఉద్దేశంతో ఈ ఫ్యాక్టరీ వెంకోల్పటం జరుగుతున్నదనీ తెలుస్తున్నది.

నాల్గవ ప్రణాళికలో కూరల పంపకం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 24: నాల్గవ ప్రణాళికాకాలంలో కూరగాయల పెంపకాన్ని రెట్టింపు చేయడానికిగాను పథకాలు జరుగుతున్నాయి.

దేశంలో కూరగాయలను కనీసం 1 కోటి 2 లక్షల టన్నులకు పెంచాలని చూస్తున్నారు. అనగా ప్రస్తుతం జనానికి సగటున తలకు 1 కి లభ్యం అవుతున్న కాయకూరలు అప్పుడు రెట్టింపుగా లభ్యం కావడానికి వీలు ఏర్పడుతుంది.

Printed and published for Nageswara Rao Estates, (Private) Ltd. by S. Radha krishna at The Andhra Patrika Press-6 & 7 Thambu Chetty Street Madras-1. Editor: S. Sambhu Prasad, Phones: Madras. 29766 27967&21747; Hyderabad:42703

ఆంధ్రప్రదేశ్ స్వతంత్రపార్టీ
నాల్గవ వార్షిక మహాసభలు
శ్రీకాకుళం - 1966 అక్టోబరు 1, 2 తేదీలలో
అధ్యక్షులు: శ్రీ భాయిలాల్ భోయిపటేల్
(గుజరాత్ పార్టీ నాయకులు)
ఆచార్య రంగా, M.R. మసానీ, N. దండేకర్‌గారలు
పాల్గొందురు.
పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన ప్రార్థన
శిమ్మా జగన్నాథం, M. L. A., ఆహ్వాన సంఘాధ్యక్షులు.

లారీ పార్సిల్ బుకింగ్ ఏజెంట్లు
కావలెను
ఈ క్రింది ప్రదేశములలో లారీ పార్సిల్ బుకింగ్ ఏజెంట్లుగా ఒక ప్రఖ్యాత లారీ (టాన్స్) పోర్టు కంపెనీ తరఫున నియమించబడ గోరుదారినుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

1. పుయ్యూరు	7. సరవన్నపేట	13. పార్వతీపురం
2. గుడివాడ	8. శెక్కలి	14. రాజాం
3. నరసాపూరు	9. పలాస	15. పాండూరు
4. ద్వారపూడి	10. పాంపేట	16. రాజోలు
5. పెద్దాపురం	11. పాలకొండ	17. అమలాపురం
6. సామర్లకోట	12. బొబ్బిలి	18. చీపురుపల్లి

దరఖాస్తుదారులు స్థానికులుగాను, మంచి పలుకుబడి, ఆర్థిక స్థోమతలగలవారుగా వుండవలెను. మరియు వారికి మార్కెటు పెంటరులో స్వంత గిడ్డంగికూడా వుండవలెను. రూ॥ సెక్యూరిటీ రు. 1000/— కట్టవలెను. ఆసక్తిగలవారు—
బాక్సు నెం. 154(2) C/o, ఆంధ్రపత్రిక, మద్రాసు-1 కి వ్రాయగోరడమైనది.

ASP/M/10-TEL
ఉచితం
THE MUDIS TEA TIME COOK-BOOK-1
Best MUDIS Blend TEA
సరకు ఉన్నంత వరకూ మాత్రమే సదుపాయం అమలునందుండును.
ముడీస్ టీ

SAHA ORANGE CREAM BISCUITS
కలలు కనవద్దు
ఇది
ఆరెంజ్ క్రీమ్
నిజంగా ఇది సాతేవారి ఆరెంజ్ క్రీమ్ బిస్కత్తు. దీని కమ్మని వాసన, రుచిని మీ రెప్పుడూ కలవరించేవారు. ఇప్పుడు ఇవి పొట్లాలలో లభ్యమౌతున్నవి. నేడే దీనిని కొనండి. మీ కుటుంబంలోని వారందరూ ఎంతగానో ఆనందిస్తారు.
సాతే బిస్కట్ & ఛాకొలెట్ కం., లి., పూనా-2.
సాతే
బిస్కత్తులు
పొట్టం అయిపోయేవరకు తినకుండా ఆగలేరు
Aeros SBC-267 TEL